# పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో మున్సిపల్ కమిషనర్

**తెనాలి మున్సి పాలిటీ, ఏప్రిల్11,(ప్రభాతవార్త):** మున్సి పల్ కమిషనర్ రామ అప్పలనాయుడు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు తో కలిసి



పట్టణం లోని 14వ వార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.కాలువల లో పూడిక తీయించాలని సిబ్బందిని ఆదేశించారు.కాలువలపై నాపరాళ్ళు,ఇతర ఆక్రమణలు చేయకుండా చూడాలని సిబ్బందికి చెప్పారు.14వ వార్డులో హోం కంపోస్ట్ పై స్థానిక ప్రజలకు సేంద్రియ ఎరువు తయారు చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. సేంద్రియ ఎరువును తయారు చేసుకోవడం ద్వారా పూలు పండ్ల మొక్కలకు వాడుకోవచ్చని తెలిపారు. ఎవరి ఇంటి దగ్గర వారే తడి చెత్త ద్వారా ఎరువు తయారు చేసుకోవడం వలన చెత్త ఉత్పత్తిని తగ్గించవచ్చని అన్నారు. బోస్ రోడ్ లోని సీతంబా హోటల్ సమీపంలో జరుగుతున్న కల్వర్టు నిర్మాణ పనులను, పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యేక్షించాలని దానితోపాటు పనులు వేగవంతంగా జరిగే విధంగా చూడాలని సూచించారు. అనంతరం బుర్రిపాలెం రోడ్లో గల పురపాల సంఘ ఘన వ్యర్ధాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్న సేంద్రియ ఎరువు తయారీ, కోకోపీట్ తయారీ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బంది కి తగు సూచనలు చేశారు.వియస్ఆర్ కళాశాల వద్ద గల మంచినీటి సరఫరా కేంద్రాన్ని పరిశీలించి వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి తెలియజేశారు. మంచినీటి ఇన్ లెట్, అవుట్ లెట్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. అసిస్టెంట్ ఇంజనీర్ అన్జనేయరాజు, సానిటరీ సెక్రటరీలు, నగర దీపికలు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశివలింగేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

**తెనాలి మున్సి పాలిటీ,ఏప్రిల్11,(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలో శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవాసమితి వారు ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రం నందు,జె.ఎస్ ఫిట్నెస్ అధినేత మూడవ డాన్ బ్లాక్ బెల్ట్,అంతర్జాతీయ శిక్షకుడు,జాతీయ రెఫరీ కొక్కిలిగడ్డ ప్రసాద్ బాబు సహకారంతో,సేవాసమితి అధ్యక్షులు కుర్రా శ్రీను పర్యవేక్షణలో, శనివారం స్థానిక రైల్వే స్టేషన్ వంతెన వద్ద బస్ షెల్టర్ నందు, ప్రయాణికులకు, పాదచారులకు,ఉచిత మినరల్ వాటర్ మరియు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం దాత కొక్కిలిగడ్డ ప్రసాద్ బాబు మాట్లాడుతూ, శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవ సమితి అధ్యక్షులు కుర్రా శ్రీను చేస్తున్న సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని మా జేయస్ ఫిట్నెస్ జిమ్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రయాణికులకు పాదచారులకు ఉచిత మజ్జిగ మినరల్ వాటర్ పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందని,సేవా కార్యక్రమాల్లో మమ్మల్ని కూడా భాగస్వామ్యులుగా చేసినందుకు కుర్రా శ్రీను కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం సేవా సమితి అధ్యక్షులు కుర్రా శ్రీను




మాట్లాడుతూ, తెనాలి పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇదే ప్రాంతంలో రైల్వే స్టేషన్ బస్సు స్టేషన్ కూడలి మధ్య,వంతెన వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ నిర్వహిస్తున్నామని, ఈరోజు జె.ఎస్ ఫిట్నెస్ జిమ్ అధినేత కొక్కిలిగడ్డ ప్రసాద్ సహకారంతో ప్రయాణికులకు పాదచారులకు మజ్జిగ, మినరల్ వాటర్ ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్,రాజ్ కుమార్,పాముల రామ్, విజయ్,ఈశ్వర్, రాజేష్ శ్రవణ్,కుమార్,వెంకట్,ఫణి మరియు శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరస్వామికి 42వ శనివార గానామృతం

**తెనాలి టౌన్ ఏప్రిల్11,(ప్రభాతవార్త):** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామికి శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలాజీ రావు పేటలో రూపొందించనున్న నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం కు సేకరిస్తున్న భూదాన విరాళంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ట్రస్టు



నిర్వాహకులు పిలుపునిచ్చారు. స్థానిక బాలాజీ రావు పేట లోని కోట బద్రీనాథ్ గుప్త స్థల ప్రాంగణంలో ట్రస్టు ఆధ్వర్యంలో 42 వ శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృత కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. తొలుత శ్రీ వెంకటేశ్వర స్వామికి , శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి ట్రస్ట్ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సంకీర్తనా బృందం అధ్యక్షురాలు మూర్తి అనురాధ ఆధ్వర్యంలో మహిళలు, భక్తులు విశేషంగా పాల్గొని గానామృతాన్ని భక్తిశ్రద్ధలతో ఆలపించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు ఆర్.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న వెంకటేశ్వర స్వామి గానామృతం కార్యక్రమానికి భక్తుల నుండి విశేష స్పందన లభించడం సంతోషకరమన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన నారాయణ దివ్య క్షేత్రం భూదాన విరాళంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. 49 వారాలపాటు జరిగే గానామృతం కార్యక్రమంలో ఏడు వారాలకు ఒకసారి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆరో పర్యాయం పూర్తి అయిన సందర్భంగా ఏప్రిల్ 12వ తేదీ ఆదివారం తిరుప్పావడ సేవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, భక్తులు విశేషంగా పాల్గొనగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా పలువురు భక్తులు పలు అడుగుల భూదాన విరాళంను ట్రస్టు సభ్యులకు అందజేసారు . కార్యక్రమంలో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మూర్తి వెంకటేశ్వరరావు, గుడివాడ బాలకృష్ణ, మడుపల్లి చంద్రశేఖర్, జంజం రామారావు,సంకీర్తన బృందం అధ్యక్షురాలు మూర్తి అనురాధ, ట్రస్టు సభ్యులు రొంపిచర్ల సురేష్, మాజేటీ వెంకటేష్ , అంబటి శ్రీనివాసరావు,కోట రవిశంకర్, గోలి సోమశేఖర్, బచ్చు లీలా ప్రసాదరావు,ట్రస్టు కోఆర్డినేటర్ బోడపాటి మురళీకృష్ణ, సంకీర్తన బృంద సభ్యులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే

## ఎమ్మెల్యే రామాంజనేయులు

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే అని ప్రత్తిపాడు శాసనసభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గం కార్యాలయంలో శనివారం మహాత్మ జ్యోతిబాపూలే 200వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ..సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది, రచయిత , మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు.సమాజంలో మూఢనమ్మకాలు, అందవిశ్వాసాలతో నలిగిపోతూ అణగారిన వర్గాలకు మహాత్మ జ్యోతిబాపూలే కొత్తదారి చూపి చేయిపట్టి నడిపించారని వివరించారు. విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అని చాటి చెప్పిన మహనీయులని, భారతదేశంలో సామాజిక సంస్కరణ ఉద్యమానికి బీజం వేసిన మొదటి మహోన్నతుడు మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు. పూలే తన ఉద్యమ గురువుల్లో ఒకరిగా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కరని భావించారని చెప్పారు. ఆయన ప్రతిఒక్కరికి సమాన స్వేచ్ఛ హక్కును తీర్మానించి, తన రచనల ద్వారా సమాజాన్ని మేల్కొలిపారని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జ్యోతిబా పూలే ఆశయాలను అనుసరిస్తూ కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందన్నారు. పూలే ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన అక్షరాన్ని ఆయుధంగా మార్చిన సామాజిక విప్లవకారుడని, స్త్రీ విద్యకు ప్రాణం పోసి, సావిత్రిని సరస్వతిగా మార్చిన ధీశాలని కొనియాడారు. కుల వివక్ష కోటలను కూల్చిన సమసమాజ నిర్మాతని, అణగారిన వర్గాల అభ్యున్నతితో పాటు అంటరానితనం, లింగ వివక్షతను రూపుమాపేందుకు విశేష కృషి చేశారన్నారు. సత్యశోధన మతాల కన్నా మానవత్వం మిన్న అని చాటాడని గుర్తుచేశారు. కులాల కన్నా సమానత్వం గొప్పదని పోరాడుతూ చదువు లేని బ్రతుకు చుక్కనీరు లేని నావని, హెచ్చరించినట్లు తెలిపారు సమాజంలో అణగారిన వర్గాల గొంతుక అని ఆయన ఆ మహనీయుని అడుగుజాడలే సమాజానికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. పూలే ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వం మహిళల విద్యా ప్రమాణాలు పెంచేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రంలో కూటమి నాయకులు, అభిమానులు,కార్యకర్తలు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎన్‌సిసి విద్యార్థిగా బాలజోసెఫ్ ఎంపిక

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మండలంలోని వింజనంపాడు గ్రామం వద్దనున్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగవ సంవత్సరం బిటెక్ చదువుతున్న ఎన్సిసి విద్యార్థి బాలజోసెఫ్ ఉత్తమ ఎన్సిసి విద్యార్థిగా ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ..విద్యార్థులు విద్యతో పాటు దేశ రక్షణకు సేవ చేసే ఎన్సిసి లాంటి సంస్థలతో కలసి పనిచేయాలన్నారు. బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న ఎన్.సీ.సీ విద్యార్థి బాలజోసెఫ్ అనే విద్యార్థికి 25వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి విభాగం నుంచి ఉత్తమ ఎన్సిసి విద్యార్థిగా ఎంపికైనందులకు చాలా ఆనందంగా ఉందన్నారు. గత సంవత్సరం నిర్వహించిన రైఫిల్ షూటింగ్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్ నుంచి ఎంపికైన ఏకైక విద్యార్థి బాలజోసెఫ్ అన్నారు. ఉత్తమ ఎన్సిసి విద్యార్థిగా ఎంపికైన బాలజోసెఫ్ ని ప్రత్యేకంగా అభినందించారు. దేశంలోని యువతను క్రమశిక్షణ, దేశభక్తి గల పౌరులుగా అభివృద్ధి చేయటంలో ఇది ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ వింగులతో కూడిన ట్రైనింగ్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ గా స్వచ్ఛందంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు శిక్షణ కోసం ఏర్పాటు చేయబడిందని తెలియజేశారు. శిక్షణ పొందిన అధికారులు శిక్షణ అనంతరం క్రియాశీల సైనిక సేవకు ఎటువంటి బాధ్యత వహించాలని చెప్పారు.




ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కోయి శేఖర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.బాబు, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, మరియు కళాశాల ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎం.నవీన్ కుమార్, ఉత్తమ ఎన్సిసి విద్యార్థిగా ఎంపికైన బాలజోసెఫ్ ను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైకాపా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నందిగం మహేష్ నియామకం

**మంగళగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మంగళగిరి పట్టణ 15 వ వార్డు బాప్టిస్ట్ పేట కు చెందిన నందిగం మహేష్ ను మంగళగిరి వైసీపీ ఇంచార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ వైసీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం పార్టీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన నందిగం మహేష్ పార్టీ ఇంచార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి ని మర్యాదపూర్వకంగా తన అనుచరులతో కలిసి పుష్పగుచం అందజేసి దుశాలువతో సత్కరించారు.అనంతరం ఇంచార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి తో మహేష్ భేటీ అయ్యారు.రాజకీయాల్లో యువత ప్రాధాన్యత పెరగాలని, రాజకీయంగా యువతలో మరింత చైతన్యం తీసుకురావాలని , రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి యువత మరింత కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకం తో యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఇంచార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి , ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఇతర పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జగనన్న ఆశయాలకు అనుగుణంగా పార్టీ ఆదేశాల మేరకు నా



శక్తి వంచన పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని నందిగం మహేష్ తెలిపారు..

## సామాజిక విప్లవకారుడు

# మహాత్మా జ్యోతిరావు పూలే

**తెనాలి టౌన్, ఏప్రిల్11,(ప్రభాతవార్త):** సామాజిక విప్లవకారుడు అనగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని పట్టణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పణిదపు దుర్గా పేర్కొన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను, శాసనమండలి సభ్యులు తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి



ఆలపాటి రాజేంద్రప్రసాద్ సూచనలతో,శనివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పణిదపు దుర్గా మాట్లాడుతూ, భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం మహిళల విద్యా హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి ఎందరికో స్ఫూర్తిదాయకమని ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ కుదుస్,జొన్నాదుల మహేష్,అశోక్ వర్ధన్,అన్నం పిన్నారావు,దివి సత్యం, మహేష్,శ్రావణ్,ఎస్టి నాయకులు రాములు, ముస్లిం మైనార్టీ నాయకులు సుభాని,భాగ్యరాజ్,చాట్రగడ్డ ఆంజనేయులు,చీమలదిన్నె విజయ్,దేశబోయిన పోతురాజు,బొంతా నారాయణ,శ్రీరాం సుభాష్ బాబు,పవన్,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## దుగ్గిరాల తెదేపా కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**దుగ్గిరాల, ఏప్రిల్1,1(ప్రభాతవార్త):** సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను,శనివారం దుగ్గిరాల గ్రామం లోని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే



చిత్రపటానికి దుగ్గిరాల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఉన్నం ఝాన్సీ రాణి, స్థానిక టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉన్నం ఝాన్సీ రాణి మాట్లాడుతూ, భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం,మహిళల విద్యా హక్కులకోసం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు.కులవివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి ఎందరికో స్ఫూర్తిదాయకమని,ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షులు దేవరపల్లి మహేష్ బాబు, (చంటి),మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ లక్ష్మి, వెనిగళ్ల కృష్ణప్రసాద్,ఎద్దు ప్రసాద్,రవియాదవ్, పర్వతనేని హర్షవర్ధన్,శంకర్ నాయక్, కొండానాయక్,కోటి యాదవ్,అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**తెనాలి టౌన్,ఏప్రిల్11,(ప్రభాతవార్త):** ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ ఐక్యవేదిక సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో,మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి



వేడుకలను పట్టణంలోని ఐక్యవేదిక కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు అక్కిదాసు కిరణ్ కుమార్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అణగారినవర్గాలను సమాజంతో పాటు సమానత్వంగా మెలిగేలా వారిని చైతన్య పరిచేందుకు విద్య ఒక్కటే ఆయుధమని నమ్మి,విద్యావ్యాప్తికి విశేష కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు.కులవివక్ష లేని సమాజాన్ని నిర్మించటం కోసం ఆయన చేసిన కృషి ఎందరికో స్ఫూర్తిదాయకమని, అలాంటి మహానుభావుల త్యాగనిరతిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఏతాటి అనిల్ బండ్లమూడి నాని కుర్ర జస్వంత్ యాదవ్ పొట్లూరి అశోక్ మట్లపూడి రాజేశ్వరరావు ఆరాధ్యుల కన్నా జానీ బిట్టు కోటేశ్వరరావు మరియు ఐక్యవేదిక సభ్యులు పాల్గొని నివాళులర్పించారు.

## మొక్కజొన్నను మద్దతు ధరకు కొనాలని పెదనందిపాడులో నేటి ధర్నాను జయప్రదం చేయండి

**పెదనందిపాడు, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త) :** మొక్కజొన్న పంటను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం పెదనందిపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కందుల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, సిఐటియు నాయకులు దొప్పల పూడి రమేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో కోరారు. తెలుగు రాష్ట్రాలలో ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న ను రైతులు సాగు చేసి, ఎకరాకు



30 40 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించారు. క్వింటాల్ మొక్కజొన్న కు ప్రభుత్వం 2,400 రూపాయలు కనీస మద్దతు ధరగా ప్రభుత్వం ప్రకటించింది. ఆ రేటుకు కొనేవారెవరూ లేరు. మొక్కజొన్న కనీస మద్దతు ధర క్వింటాకు 2,400 ఉంటే బయట మార్కెట్లో దళారులకు 15,00 నుండి 17,00 కి అమ్ముకుంటూ, ఎకరానికి 30 40 వేల రూపాయలు రైతులు నష్టపోతున్నారని తెలిపారు. సోమవారం జరిగే ధర్నాలో రైతులు, కౌలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## దళిత క్రైస్తవుల రిజర్వేషన్లలో సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం

### -ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు బ్రహ్మయ్య మాదిగ

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** దళిత క్రైస్తవుల రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాన్యశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం గుంటూరు నాజ్ సెంటర్ హనుమాన్ హోటల్లోని సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు కాపు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరి నాగరాజు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాన్యశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ కేవలం మతాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఎస్సీ హోదాను నిరాకరించడం అన్యాయ మన్నారు. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు వ్యక్తి ఎదుర్కొనే సామాజిక వెనుకబాటు మరియు కుల ప్రాతిపదికన ఇవ్వబడ్డాయి కానీ మతాన్ని బట్టి కాదని గుర్తుంచుకోవాలని తెలియజేశారు. ఒక వ్యక్తి మతం మారినంత మాత్రాన అతని కులం లేదా అతను సమాజంలో ఎదుర్కొనే వివక్ష మారిపోదని,మతం అనేది వ్యక్తిగత విశ్వాసం, కానీ కులం అనేది పుట్టుకతో వచ్చే సామాజిక వాస్తవమని,ఈ రెండింటినీ ముడిపెట్టి హక్కులను కాలరాయడం సరికాదని అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. రాజ్యాంగంలోని 14,15 ఆర్టికల్స్ కుల, మత, జాతి విభేదాలు లేకుండా పౌరులందరికీ సమానత్వం ఉండాలని భరోసా ఇస్తుందని వివరించారు. ప్రస్తుత సుప్రీంకోర్టు తీర్పు ఈ సమానత్వపు హక్కును కాలరాస్తోందని విమర్శించారు.ఆర్టికల్ 25 ప్రకారం దేశంలోని ప్రతి పౌరుడికి నచ్చిన మతాన్ని స్వీకరించి ఆచరించే స్వేచ్ఛ ఉందని, మతం మారినంత మాత్రాన సామాజికంగా వెనుకబడిన హక్కులను రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. మనువాద ధోరణిని విమర్శిస్తూమా పోరాటం ఏ ఒక్క




కులానికో లేదా బ్రాహ్మణులకో వ్యతిరేకం కాదని, నాడు దళితులను అస్పృశ్యులుగా చూస్తూ గుడికి, బడికి, వైద్యానికి దూరం చేసిన క్రూరమైన మనువాద సిద్ధాంతానికే మా వ్యతిరేకత అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ, గుంటూరు జిల్లా అధ్యక్షులు కొమరాల శ్రీను మాదిగ, సూర్యుడు పార్టీ అధ్యక్షులు ఈమని చంద్రశేఖర్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ అధ్యక్షులు బషీర్ అహ్మద్, లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు చంద్రానాయక్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు బత్తుల వీరాస్వామి, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు శిఖా సురేష్, నవోదయం పార్టీ అధ్యక్షులు నల్లగా విజయరాజు, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర నాయకులు సాదు మాల్యాద్రి, ప్రజాపోరు పార్టీ రాష్ట్ర నాయకులు పాటిబండ్ల కోటేశ్వరరావు, కాపు సంఘం నాయకులు చంద్ర, మరియు ఎమ్మార్పీఎస్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నేడు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం

**పొన్నూరు, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** పట్టణంలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ఉర్దూ గర్ల్ షాదీఖానాలో ఈ నెల 12వ తేదీ సాయంత్రం 3గంటల నుంచి 5గంటల వరకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం జరుగుతుందని అంజుమన్ కమిటి అధ్యక్షుడు మగ్బుల్‌బేగ్ తెలిపారు. వైద్య, రక్షణ, పర్యావరణ రంగాలలో ఉపాధి అవకాశాలు, మిడిల్ ఈస్ట్ దేశాలలో ఉద్యోగ అవకాశాలపై సెమినార్లు జరుగుతాయన్నారు. చదువు అయిపోయిన తర్వాత వివిధ ఉపాధి అవకాశాల గురించి అనుభవజ్ఞులైన మేధావులు వివరిస్తారన్నారు.8వ తరగతి నుంచి పోస్టు గ్రాడ్యుయేషన్ చదివిన వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. విద్యార్థినులు హిజాబ్, స్కార్ఫ్ ధరించి రావాలని కోరారు.

## కోదండ రామాలయంలో ఘనంగా 16 రోజుల పండగ

**పెదనందిపాడు ఏప్రిల్ 11, (ప్రభాతవార్త) :** పెదనందిపాడు శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణం నిర్వహించి 16 రోజులైన సందర్భంగా శనివారం ఆలయ ప్రధాన అర్చకులు



వేదాంతం వెంకట తిరుమల శేష సాయి ఆధ్వర్యంలో. ఉదయం నుండి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భజన సమాజల వారు విష్ణు పారాయణ కార్యక్రమం. భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని సందర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సాయి మందిర్లో మొక్కుబడులు తీర్చుకున్న దంపతులకు ఘన సత్కారం

**పెదనందిపాడు ఏప్రిల్ 11, (ప్రభాతవార్త)** పెదనందిపాడు సాయి మందిరంలో విశాఖపట్నం నుండి వచ్చిన దంపతులు . సాయి మందిర్ అర్చక స్వాములు ఉత్తమ్ కుమార్ పాండే. జె ఉదయ్ కుమార్ శర్మ. పి శరత్ కుమార్ శర్మ ల ఆధ్వర్యంలో తమ



మొక్కుబడులు తీర్చుకున్నారు .ఈ సందర్భంగా సాయి మందిర్ నిర్వహణ కమిటీ సభ్యులు అరవపల్లి రామ సుబ్బారావు. బాపనపల్లి రామకృష్ణ. కొల్లిపర శ్రీనివాసరావు. సకలా వీరేంద్ర గుప్తా. రావిపూడి అర్జునరావు. దాసరి కృష్ణ. కూని శెట్టి వెంకట బుచ్చిబాబు తదితరులు సాయి మందిర్ సందర్శించిన దంపతులను పట్టు శాలువాలు సాయి మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.

## మే నెలలో ఆహ్వాన నాటిక పోటీలు

### -కళాపరిషత్ అధ్యక్షుడు సూరినేని ఆంజనేయులునాయుడు

**పొన్నూరు, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** పొన్నూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో మే నెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహించనున్నట్లు కళాపరిషత్ అధ్యక్షుడు సూరినేని ఆంజనేయులునాయుడు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని డాక్టర్ నన్నపనేని జ్ఞానేంద్రనాథ్ కళావేదికపై ఈ పోటీలు జరుగుతాయన్నారు. 6వ తేదీన అందరూ మంచివారే...కానీ!, మాతృత్వం, 7వ తేదీన సూక్తం, చెరిగిపోని చిరునామా, 8వ తేదీన కన్నీటికి విలువెంత, దేవుణ్ణి చూసా, 9వ తేదీన ఇది అతని సంతకం, మంచి మనసులు, స్త్రీ మాత్రే నమ: 10వ తేదీన అమ్మ చెక్కిన బొమ్మ, ఫోటో, 11వ తేదీన సత్య హరిశ్చంద్ర పూర్తి నాటక ప్రదర్శన ఉటుందన్నారు. ప్రతి రోజు సాయంత్రం జరిగే ఈ నాటిక పోటీలను తిలకించి విజయవంతం చేయాలని ఆంజనేయులునాయుడు కోరారు.

## శ్రీవారి సేవలో ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** భక్తుల సౌకర్యార్థం, శ్రీవారి సేవలో భాగంగా ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులు అంకితభావంతో పనిచేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. గౌరవాధ్యక్షులుగా బత్తుల ఏడుకొండలు, దేవాలయ కమిటీ ఛైర్మన్‌గా ఉప్పుతోళ్ల శ్రీనివాసరావు (కొట్టు శ్రీను), కార్యదర్శిగా మచ్చా బ్రహ్మాచారి, కోశాధికారిగా బత్తుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా ఉప్పుతోళ్ల పెద ఏడుకొండలు, దేరంగుల



శనివారం పట్టణంలోని స్థానిక 23వ వార్డులో వెలిసిన శ్రీగోదా, పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు వేద పండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలోని స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే పదవీ బాధ్యతల ప్రమాణం చేయించారు. చెన్నకేశవులు, కమిటీ సభ్యులుగా దేరంగుల కాశయ్య, ఉప్పుతోళ్ల ఆంజనేయులు, ఉప్పుతోళ్ల రవి, మంజుల శ్రీనివాసరావు, మంజుల పెద అంజి, బత్తుల శివ, ఓర్సు నీలంరాజు ప్రమాణం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ పవిత్రతను కాపాడుతూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, కూటమి పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్ పథకం సద్వినియోగం చేసుకోవాలి : చీఫ్‌విప్ జీ.వీ

**శావల్యాపురం, ఏప్రిల్11, ప్రభాతవార్త:** మండలంలోని వేల్పూరు గ్రామం ఎస్సీ కాలనీ నందు పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలియోజన పథకం ద్వారా రెండు కిలోవాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్ ప్లాంట్‌ను ప్రభుత్వ



చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా పర్యావరణ రహిత విద్యుత్ ఉత్పత్తి చేయడంతోపాటు వినియోగదారులకు విద్యుత్ బిల్లు ఆదా కలుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానల్స్ ఉంచడం వల్ల కరెంట్ బిల్లు ఆదా చేసుకోవచ్చని చెప్పారు. సూర్య ఘర్ యోజన పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలను అందిస్తున్నాయని ఎస్సీ,ఎస్టీల కుటుంబాలకు రెండు కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ రూఫ్ టాప్ యూనిట్‌ను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. వినుకొండ నియోజకవర్గంలో 2000 కనెక్షన్లు ఎస్సీ,ఎస్టీలకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు

## సామాజిక రుగ్మతలపై పోరాడిన మహనీయులు జ్యోతిరావు పూలే

### వినుకొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మురళీకృష్ణయాదవ్

**వినుకొండ,ఏప్రిల్11,ప్రభాతవార్త:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శనివారం పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక న్యాయవాది నంబుల రాంబాబు యాదవ్



కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి వినుకొండ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మీసాల మురళి కృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మీసాల మురళి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ కుల వివక్ష,అంటరానితనం వంటి సామాజిక జాడ్యాలపై పూలే సాగించిన పోరాటం అద్వితీయమని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వంటి మహనీయులకు సైతం పూలే ఆదర్శనీయులుగా నిలిచారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి పార్టీ నేషనల్ కోఆర్డినేటర్ నేరెళ్లరాజు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి,దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ లాయర్ సిద్దయ్య,యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ బత్తుల గోవిందరాజులు, జీవనజ్యోతి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కళాకారులు మంద వెంకట్రావు,కవి కరిముల్లా,లాయర్ నంబుల రాంబాబు,బిఎస్ఎన్ఎల్ కొండలు,బత్తుల సుబ్బారావు,వినుకొండ నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు ఒంటెల శ్రీనివాస్‌యాదవ్, వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెనగండ్ల యోగేశ్వరరావు,గుర్రప్ప నాయుడుపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి రవి,పమిడిపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అన్నా బత్తిని నాగరాజు యాదవ్,మాజీ వినుకొండ నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు టైలర్ ఆచారి,నూజెండ్ల మండల బిజెపి పార్టీఅధ్యక్షులు అద్దంకి సుధాకర్‌చారి,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జెడ్పి కో ఆప్షన్ సభ్యులు స్వెనోమ్ తెదేపాలో చేరిక

**వినుకొండ,ఏప్రిల్11,ప్రభాతవార్త:** ఉమ్మడి గుంటూరు జిల్లా జెడ్పీ కోఆప్షన్ మెంబర్ గుండాల స్వెనోమ్,సురభి జోసెఫ్‌లు తెలుగుదేశం పార్టీలో చేరారు. పట్టణంలోని




ప్రభుత్వ చీఫ్‌విప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పార్టీలో చేరిన వారికి తెదేపా కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పించి అండగా ఉంటామని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్ తెదేపా నాయకులు బొల్లా బ్రహ్మానందాన్ని పరామర్శించిన జీ.వీ

**శావల్యాపురం,ఏప్రిల్11,ప్రభాతవార్త:** మండల తెదేపా సీనియర్ నాయకులు వేల్పూరు గ్రామానికి చెందిన బొల్లా బ్రహ్మానందాన్ని ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు పరామర్శించారు. శనివారం వేల్పూరు గ్రామంలో సోలార్ స్కీంను జీ.వీ ప్రారంభించారు. ఈ సందర్భంగా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బ్రహ్మానందాన్ని ఇంటికి వెళ్లి పలకరించారు. కుటుంబ సభ్యులను ఆప్యాయంగా మాట్లాడారు. బ్రహ్మానందం ఆరోగ్య పరిస్థితి,యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం కుదుటపడి తిరిగి పార్టీ



కార్యక్రమాల్లో బ్రహ్మానందం చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## మాచర్లలో పోలీసుల వేధింపులు!

**మాచర్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గంలో ఓ ఎస్సై ప్రేమికుల జంటలను వేధిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఏకాంతంగా ఉన్న వారిని వీడియోలు తీసి డబ్బు వసూలు చేస్తున్నారని, యువతులను బెదిరించి తమ కోరికలు తీర్చుకుంటున్నారని సామాజిక మాధ్యమాల్లో వీడియోలు వైరల్ అవుతున్నాయి. మాచర్ల మండలం జమ్మలమడకకు చెందిన ఆటో డ్రైవర్‌తో ఈ వీడియోలు తీస్తున్నట్లు సమాచారం. వ్యాపారులను కూడా బెదిరించి డబ్బు గుంజుతున్నారని సమాచారం. ఇదే స్టేషన్లోని మరో ఎస్సై, కానిస్టేబుల్ కూడా ఇలాంటి పనులకు పాల్పడుతున్నారని ఆరోపణలున్నాయి. జిల్లా ఎస్పీ బి.కృష్ణారావుకు ఈ విషయం తెలియజేయగా, విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## సంఘ సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే : జేసీ సంజన, ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** సంఘ సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని జాయింట్ కలెక్టర్ సంజన సింహ, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయములో, పల్నాడు రోడ్ లోని పూలే విగ్రహం వద్ద వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, బీసీ సంఘాలు ఆధ్వర్యములో రూపు మాపుటకు కంకణం కట్టుకున్నారన్నారు. మహిళలు చదువు లేకపోవడం వలన గుర్తింపు పొందడం లేదని గుర్తించి తన జీవిత భాస్వామిని ఉపాధ్యాయురాలుగా తీర్చి దిద్ది సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు. సమాజం కోసం తీవ్రంగా కష్ట పడిన వ్యక్తి అని కొనియాడారు. బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేశారన్నారు. శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ శనివారం నిర్వహించారు. డిపో మేనేజర్ బి శ్రీనివాసరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. పూలే చిత్రపటానికి జిల్లా ప్రజా రవాణా అధికారి టి అజిత కుమారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే జీవిత చరిత్రను, వారందించిన ఆదర్శాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ కార్మిక యూనియన్ల నాయకులు, సూపర్వైజర్లు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ








మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ సంజన సింహ స్థానిక శాసన సభ్యులు చదలవాడ అరవిందబాబుతో కలసి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే జీవిత చరిత్ర , పోరాటాలు, లక్ష్యాలు అందరూ తెలుసుకోవాలన్నారు. ఆనాటి పరిస్థితుల దృష్ట్యా అసమానతలు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ప్రభుత్వ పండుగా నిర్వహించుకోవడం గొప్ప విషయం అన్నారు. మహాత్ముల జీవిత చరిత్రలు , బయో గ్రఫీలు అనందరూ చదివి స్ఫూర్తి పొందాలన్నారు. అన్ని వర్గాలను ఆదుకోవడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో బీసీ నాయకులు డాక్టర్ రాంప్రసాద్, బాదుగున్నల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆర్టీసీ డిపో ఆవరణలో.... స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు నల్లపాటి రాము,డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, గంగాధర్ రావు పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆశయ సాధన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది తెలియజేశారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి

చిలకలూరిపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: స్థానిక జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో శనివారం వారం సాయంత్రం భారతదేశ తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీ విమర్శకులు డా.పీవీ సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప సంస్కర్త అన్నారు.



మహిళా విద్య వ్యాప్తి కోసం అనేక బాలికల పాఠశాలలు స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నమెంట్ ప్లీడర్ దాసరి చిట్టిబాబు, జనవిజ్ఞాన వేదిక డివిజన్ కార్యదర్శి బొంత అజయ్ బాబు, రాష్ట్ర కార్యదర్శి డా.దార్లబుజ్జిబాబు, బిసి నాయకులు వీరాంజనేయులు, చుక్క విన్సెంట్ పాల్, ధూళిపాళ శ్రీనివాసరావు, బత్తుల విక్రమ్ గార్డ్స్ సభ్యులు నలమాల దానయ్య, జెర్రిపోతుల బుల్లిబాబు, న్యాయవాది ఇనగంటి నాగరాజు, బెజ్జం రవి, షేక్ బాజీ , షేక్ భాష, తదితరులున్నారు.

శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి కార్యక్రమాన్ని గడియార స్తంభం సెంటర్ శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే కాంస్య విగ్రహాలకు ముఖ్యఅతిథి రిటైర్డ్ ఆర్టీవో పల్లపు అంకమ్మరావు రాష్ట్ర సంచారజాతుల అధ్యక్షురాలు తెప్పలి కాసులు పూలదండలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జ్యోతి చైతన్య సేవా సంఘం అధ్యక్షులు ఉప్పాల భాస్కరరావు మాట్లాడుతూ తొలి సామాజిక విప్లవకారుడు శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు ఈ సందర్భంగా బీసీ కులాలకు సంబంధించి గత ప్రభుత్వం కేటాయించిన 53 సెంట్లు బిసి భవన్ ఇంతవరకు ఎలాంటి పురోగతి లేదని బీసీ కులాలు ఏదైనా సభలు సమావేశాలు పెట్టుకోవాలంటే ఆర్థికంగా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని బీసీ భవన్ నిర్మించినట్లయితే అనేక విధాలుగా బీసీ కులాలకు ఉపయోగ కలుగుతుందన్నారు ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు నాయుడు శివకుమార్ మాట్లాడుతూ మహిళలకు చట్టసభలలో 33 రిజర్వేషన్లలో బీసీ మహిళలకు కూడా స్థానం కల్పించాలని కోరారు.

**సామాజిక చైతన్య విప్లవ వీరునికి ఘన నివాళి**

ప్రభుత్వం బి.సిలకు రక్షణ చట్టం అమలు చేయాలి. బి.సిలకు నూతన భవనం "పేట"లో ఏర్పాటు చేయాలి. సంఘాలు సంఘటితం కావాల్సిన అవసరం ఆవశ్యకత ఉంది.

ప్రజా సంఘాల నాయకులు. చిలకలూరిపేట ఏప్రిల్ 12. మహాత్మ జ్యోతిరావు పూలే 1827, ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలోనాటి సమాజ కట్టు బాట్లకు తగినట్లుగా పద మూడేళ్లకే ఆయనకు తొమ్మి దేళ్ల సావిత్రీబాయితో పెళ్లి అయింది. పూలు సాగుచేసి అమ్మే వ్యాపారం చేస్తున్నందున వారి ఇంటిపేరు పులేగా స్థిరపడింది. ఓసారి స్నేహి తుడి ఇంట పెళ్లికి వెళ్లినప్పుడు కులం పేరుతో జరిగిన అవ మానం జ్యోతిరావు జీవితాన్ని మలుపు తిప్పింది. సంఘసం స్కర్తను, రచయితను చేసింది. కులవివక్షకు వ్యతిరేకంగా, దళితుల హక్కుల కోసం, స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ... పోరా డారని ప్రజా సంఘాల నాయకులు అన్నారు.



శనివారం పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీ నందు గల రాష్ట్ర బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మద్దుల వెంకట కోటయ్య యాదవ్ గెస్ట్ హౌస్ నందు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి ఖిసత్యశోధక్ సమాజ్‌ఖిని ఏర్పాటుచేసి, కులవివక్షను ప్రశ్నిస్తూ, ఆర్థిక, సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించింది. సావిత్రి భర్త సహకారంతో సంఘ సంస్కరణ ఉద్యమాలలో చురుగ్గా పాల్గొనేవారు. ఆనాటి సామాజిక అడ్డంకులను అధిగమిస్తూ ఈ జంట దేశంలోనే మొదటిసారి పుణెలో 1848లో బాలికల కోసం పాఠశాలను స్థాపించారు. అక్కడ బోధించడానికి టీచర్లు లేకపోవడంతో సావిత్రికి చదువు నేర్పి ఉపాధ్యాయు రాలిని పూలే చేశారు. అంతేకాకుండా రైతులు, మహిళలు, కార్మికుల కోసం రాత్రి పాఠశాలలు ప్రారం భించారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ముద్దుల వెంకట కోటయ్య, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్, రాష్ట్ర యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు వేముల శ్రీనివాసరావు, బీసీ ఐక్య కార్యచరణ సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ ఆది మూలం గురు స్వామి, పిడిఎం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులువి. కోటా నాయక్ బైండ్ల పల్నాడుజిల్లా అధ్యక్షులు నాగండ్ల వెంకట్రావు, ప్రైవేట్ ఉపాధ్యాయుల అసోసియేషన్ అధ్యక్షులు చెన్నకేశవుల రాంబాబు,బి.సి నాయకులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, గాలేటి వెంకట చలపతిరావు, బి రాంబాబు నాయక్, గుంజి బాల సుబ్రహ్మణ్యం తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాలయంలో ప్రత్యేక పూజలు

**యడ్లపాడు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలోని వాల్మీకి నగర్‌లో శనివారం ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయింది. శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని శ్రీ సీతారామ దేవస్థానంలో గత 16 రోజులుగా అత్యంత వైభవంగా సాగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకల సందర్భంగా ఆలయంలో స్వామివారికి విశేష అలంకరణలు, సహస్ర నామార్చనలు



నిర్వహించడమే కాకుండా, పుష్పాలతో అలంకరించిన ఊయలలో ఏకాంత పవళింపు సేవను భక్తిశ్రద్ధలతో కొలిచారు. ఈ వేడుకల్లో భాగంగా అన్నదాన సేవలో చురుగ్గా పాల్గొన్న పార్వతీదేవి సేవాసమితి మహిళలను, వారి అంకితభావాన్ని గుర్తించిన ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు వారిని సారెతో ఘనంగా సత్కరించారు. వంశపా రంపర్య ధర్మకర్తలు వడ్డేపల్లి నరసింహరాజు, కవిత దంపతులతో పాటు గ్రామస్తులు బద్దుల చినవీరయ్య, వి నరసింహారావు, వంకధారి శ్రీధర్, గోగినేని శ్రీనివాసరావు, చట్టు అక్కయ్య, వి గోపాలకృష్ణ, షేక్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## నటనకు జీవం పోస్తుంది పల్లేలే..

### నటనలు సంస్కృతిని ప్రతిభింబిస్తున్నాయి

యడ్లపాడు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : నాటక ప్రదర్శన అనేది సంగీతం, నృత్యం మరియు నాటకాన్ని మిళితం చేసే ఒక దృశ్య శ్రవణ రూపం అని, జానపద కళలు నుండి మొదలు కొని సంస్కృతిని మరియు కథలను ప్రదర్శించే వ్యవస్థీకృత రంగస్థల నాటకాల వరకు ఇది చారిత్రాత్మకంగా ఒక ప్రజాదరణ



పొందుతున్న వినోద రూపంగా నేడు నటనకు జీవం పోస్తుంది పల్లేలేనని సమావేశానికి విచ్చేసిన ముఖ్యులు పేర్కొన్నారు. ప్రగడ రాజమోహనరావు కళాప్రాంగణంలో రెండవ రోజు నాటకోత్సవాల జ్యోతి ప్రజ్వలనను అధ్యక్షులు ఎన్టీఅర్ కళాపరిషత్ అనంతవరం గుదే శ్రీదేవి పాండురంగారావు, నటరాజ పూజను లింగారావుపాలెం ఎంపీటీసీ సభ్యులు తోకల వీరరాఘవయ్య నిర్వహించారు. సభా కార్యక్రమ అధ్యక్షులుగా కార్యదర్శి కొండవీటి కళాపరిషత్ లింగారావుపాలెం మండెపూడి శ్రీనివాసరావు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు రచయిత, నటుడు, సాహితివేత్త కందిమళ్ల సాంబశివరావు, గుంటూరు కళా పరిషత్ గౌరవ అధ్యక్షులు అలోకం పెద్దబ్బయ్య, వేదిక అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు, టీవి సినీ నటులు గోపరాజు రమణ, మీనంపల్లి రవీంద్ర బాబు హైదరాబాద్, దండా వీరాంజనేయులు లింగారావుపాలెం, మురుకుట్ల శ్రీధర్‌కుమార్ లింగారావుపాలెం విచ్చేసి ప్రసంగించారు.

## బలహీన వర్గాల అభివృద్ధి ప్రధాత పూలే

### తెదేపా పట్టణ అధ్యక్షుడు చెన్నారావు

**పిడుగురాళ్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి ప్రధాత మహాత్మ జ్యోతిరావు పూలే అని టీడీపీ పట్టణ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నారావు మాట్లాడుతూ సామాజిక సంస్కరణలు,



విద్యారంగానికి పూలు ఎంతగానో కృషి చేశారన్నారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూళనతోపాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కుల కోసం పోరాడిన వ్యక్తి పూలే అన్నారు. మండల అధ్యక్షుడు గండికోట వెంకటేశ్వరఞ్లు మాట్లాడుతూ దేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు, బాలికల కోసం మొదటి ప్రారంభించిన మహనీయుడు పూలే అని కొనియాడారు. మహిళలకు, బలహీన వర్గాలకు విద్యనందిన గొప్పవ్యక్తి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించాలి

### తహాశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్

**కారంపూడి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** భారత జనాభా గణన లెక్కలు క్షుణ్ణంగా పరిశీలించాలని తహాశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన



కారంపూడిలో రెవెన్యూ సిబ్బందితో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించారు. స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూలులో గత మూడు రోజుల నుంచి జనాభా గణన లెక్కలపై అవగాహన సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2027 ప్రకారం జనాభా లెక్కలు రెండు విడతలుగా జరుగుతాయని అన్నారు. ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యుల వివరాలు సేకరించాలన్నారు. ప్రతి బ్లాక్‌కు యనమరేటర్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఇంటిలోని సమాచారం సేకరిస్తారని తెలిపారు. ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు జనాభా గణాంకాలు ఆన్‌లైన్ పోర్టల్‌లో చేసుకోవచ్చని తెలిపారు. గత మూడు రోజులుగా జరిగిన సదస్సులో ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, రెవెన్యూశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా వార్త



## సమాజ అభ్యున్నతికి పాటుపడాలి : ఆర్డీవో శ్రీదేవి

**రేపల్లె, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మహాత్మ జ్యోతిరావు పూలే చూపిన మార్గాన్ని అనుసరించి ప్రతి ఒక్కరూ సమాజ అభ్యున్నతికి పాటుపడాలని రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి అన్నారు.శనివారం రేపల్లె రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆర్డీవో శ్రీదేవి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ సమాజానికి పూలే అందించిన విశేష సేవలు చిరస్మరణీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**రేపల్లె, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మండలంలోని పోటుమెరక జాలార్తమ్మ ఎస్టీ కాలనీలో గల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం అర్చకుడు కె.మహేష్ నేతృత్వంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహాయంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.భజన సంకీర్తనలు అలరించాయి.ఈ సందర్భంగా మండల కన్వీనర్ పేరం కోటేశ్వరరావు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామిని పూజించడం వలన సకల శుభాలు కలుగుతాయని చెప్పారు.భక్తి శ్రద్ధలతో దైవమార్గాన్ని అనుసరిస్తే ఎటువంటి సమస్యలు తలెత్తవని ఆయన తెలిపారు.అన్నప్రసాదం,కూరగాయల కోసం అవసరమైన ఆర్థిక సహాయాన్ని యల్లాప్రగడ సీతాపతి,నందం సాంబశివరావులు అందించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె చెంచయ్య,బొల్లిముంత సుందర రామిరెడ్డి, గరికపాటి బుల్లిబాబు,మాదివాడ రేణుకస్వామి,రాంబాబు, ఉయ్యూరు కోటమ్మ,జయ విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం పకడ్బందీగా జరగాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** పదో తరగతి పరీక్షా పత్రాల మూల్యాంకన ప్రక్రియ అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి. అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా



వివిధ గదుల్లో జరుగుతున్న మూల్యాంకన తీరును కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన జవాబు పత్రాల దిద్దుబాటులో ఎలాంటి పొరపాట్లకు తావుండకూడదని స్పష్టం చేశారు. విధుల్లో ఉన్న ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యాశాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.పెద్ద ఎత్తున ఉపాధ్యాయుల నియామకం: రెగ్యులర్ విద్యార్థుల జవాబు పత్రాల మూల్యాంకనం కోసం మొత్తం 750 మంది ఉపాధ్యాయులు విధుల్లో ఉన్నారని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి సుమారు 1,77,819 జవాబు పత్రాలు బాపట్ల కేంద్రానికి చేరుకున్నాయన్నారు.ఈ నెల 6న ప్రారంభమైన ఈ ప్రక్రియ 15వ తేదీతో ముగియనుంది.శనివారం నుంచే ఓపెన్ స్కూల్ పదో తరగతి పత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. దీని కోసం 60 మంది ఉపాధ్యాయులను కేటాయించగా, 12,408 పత్రాలను వీరు పరిశీలిస్తారు. పని వేళలు: ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూల్యాంకనం కొనసాగుతుందన్నారు.ఒక్కో ఉపాధ్యాయుడు సగటున రోజుకు 40 పత్రాలను దిద్దేలా ప్రణాళిక సిద్ధం చేశారు.అసిస్టెంట్ ఎగ్జామినర్ శివకుమార్ తో పాటు ఇద్దరు డిప్యూటీ ఈవోలు ఈ కేంద్రాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖాధికారిశ్రీనివాస్ సింగ్, సైన్స్ ఉపాధ్యాయులు సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**రేపల్లె, ఏ ప్రిల్ 11, ప్రభాతవార్త:** ఆధునిక భారతావనిలో సామాజిక ఉద్యమాలకు మహాత్మా జ్యోతిరావు పూలే బాటలు వేశారని జైభీమ్‌రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ అన్నారు.శనివారం రేపల్లె నియోజకవర్గ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను నిర్వహించారు.మహాత్మా జ్యోతిరావు పూలే,సావిత్రిభాయి పూలే దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రమేష్ రాంజీ మాట్లాడుతూ సమాజంలోని కుల,అసమానతలను పారద్రోలడానికి,స్త్రీల హక్కుల కోసం ఆనాటి సమాజంపై నిరంతర పోరాటాలు కొనసాగిస్తూ వితంతు పునర్వివాహాల కోసం పాటుపడి తన భార్య సావిత్రిభాయి పూలేకు విద్యను నేర్పించి మొదటిసారిగా మహిళలకు పాఠశాలలను నెలకొల్పిన ఘనత జ్యోతిరావు పూలేకు దక్కుతుందన్నారు. సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి అణగారిన వర్గాల హక్కుల కోసం అనేక సామాజిక కార్యక్రమాలను కొనసాగించడం విశేషమని ఆయన చెప్పారు.కర్షకుల, కార్మికుల హక్కులపై ప్రశ్నించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని



ఆయన గుర్తుచేశారు.మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారంటే పూలే దంపతులే అందుకు ప్రధాన కారణమన్నారు.జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని రమేష్ రాంజీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జెబిపి జిల్లా కమిటీ సభ్యులు పోతార్లంక శివ వెంకటేశ్వరరావు,రేపల్లె మండల కన్వీనర్ కర్రా బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లెలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుకు కృషి

**రేపల్లె, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** రెవెన్యూ డివిజన్ కేంద్రమైన రేపల్లె పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుకు రాజకీయపార్టీలతో సంబంధం లేకుండా సంఘటితంగా కృషి చేయాలని రేపల్లె తాలూకా ఎస్సీ,ఎస్టీబీసి మైనారిటీ సమైక్య ఆర్గనైజింగ్ కార్యదర్శి చెన్ను నాగమల్లేశ్వరరావు అన్నారు.శనివారం స్థానిక బాలాజీ టవర్స్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సమైక్య అధ్యక్ష కార్యదర్శులు దారం సాంబశివరావు,ఆర్.శ్రీనివాసరావులు మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధికి సామాజిక సమానత్వం కోసం జీవితాన్నే అంకితం చేసిన మహోన్నత వ్యక్తిగా మహాత్మా జ్యోతిరావు పూలే నిలిచారని కొనియాడారు.కుల ఆధారిత వివక్ష,అంటరానితనాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమైక్య గౌరవాధ్యక్షుడు దాసరి అమర్నాథ్,కంచర్ల రవికుమార్,సిహెచ్.లక్ష్మణరావు,కొడాలి ఆనందరావు, పరిశుద్ధరావు,ఆర్.వి.కాళేశ్వరరావు,విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు,బుస్సా వెంకటేశ్వరరావు,సయ్యద్ తాహిర్,అహ్మద్ సాజిద్ పాషా,వి.బాబూరావు, బి.వీరయ్య,కంచర్ల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



# రేపల్లెలో ఎస్పీ ప్రజా ఫిర్యాదుల వేదిక

## నేరుగా ప్రజల వద్దకే పోలీస్ యంత్రాంగం సోమవారం రేపల్లె టౌన్ స్టేషన్‌లో ఫిర్యాదుల స్వీకరణ

**బాపట్ల, ఏప్రిల్ 11,ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజల సమస్యలను వారి ముంగిటకే వెళ్లి పరిష్కరించాలనే సంకల్పంతో బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ఖిప్రజా సమస్యల పరిష్కార వేదికఖి ను ఈసారి వేదిక మార్చారు. ఈ నెల 13న (సోమవారం) రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్‌లో నేరుగా ఎస్పీ గారే బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించనున్నారు.సాధారణంగా జిల్లా నలుమూలల నుండి బాధితులు తమ సమస్యలు చెప్పుకోవడానికి బాపట్ల రావాల్సి వచ్చేది. అయితే, పోలీసు సేవలను మరింత చేరువ చేసే ఉద్దేశంతో ఎస్పీ ఈ నిర్ణయం తీసుకున్నారు. రేపల్లె పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే ఎస్పీని కలిసి ఫిర్యాదులు అందజేయవచ్చు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి రావాలనుకునే వారు ఈ మార్పును గమనించాలిసోమవారం రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని రేపల్లె డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్ సమయం:** ఉదయం నుండి అందుబాటులో ఉంటారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చే బాధితులు ఈ విషయాన్ని గమనించి, సోమవారం నాడు రేపల్లెకు విచ్చేయాలన్నారు.



## అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి : విద్యావేత్త వెంకటేశ్వరరావు

**రేపల్లె, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** రాష్ట్ర భవిష్యత్తునే మార్చేయగల శక్తివంతమైన అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టుతో ప్రయోజనం ఉంటుందని ప్రముఖ విద్యావేత్త,తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కొండపల్లి వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నేపథ్యంలో అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమం త్రి నారా చంద్రబాబునాయుడు లాంఛనంగా ప్రారంభిస్తుండటం శుభపరిణామమని చెప్పారు.అంతర్జాతీయంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందటం ఖాయమన్నారు.క్వాంటం కంప్యూటింగ్, కమ్యూనికేషన్స్,క్వాంటం సైబర్ సెక్యూరిటీ తదితర ఆధునిక రంగాల్లో పరిశోధన,అభివృద్ధి, నైపుణ్యాభి వృద్ధి,పరిశ్రమ,విద్యా సంస్థల భాగస్వాములను పెంచే కేంద్రంగా అమరావతి క్వాంటం వ్యాలీ రూపుదిద్దుకుంటుందని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డిజిటల్ ఎకానమీని బలోపేతం చేయడం ద్వారా టెక్నాలజీ ఆధారిత ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికను అమలుచేస్తారని ఆయన చెప్పారు.ఈ ప్రాజెక్టులో ఐబిఎం,టిసిఎస్,ఐటి,ఐఐటి వంటి ప్రతిష్ఠాత్మకమైన విద్యా సంస్థలు పరిశోధన భాగస్వామిగా ఉండటం అభినందనీయమన్నారు. అమరావతి క్వాంటం వ్యాలీ ద్వారా దేశంలో అగ్రస్థాయి డీప్ టెక్ రీసెర్చ్,ఇన్నోవేషన్ హబ్‌గా రూపొందేలా భారీ అవకాశాలు ఉంటాయని అందుకు నిరంతరం ప్రజల సంక్షేమాన్ని కోరుకునే ముఖ్యమం త్రి నారా చంద్రబాబునాయుడు నిర్దేశించిన గొప్ప విజన్ కారణమన్నారు.సిఎం చంద్రబాబు,ఐటీ,ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్,నిజ సమయ పాలన,మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి లోకేష్‌ల ప్రణాళికాబద్ధమైన కృషి కారణంగా 20 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని వెంకటేశ్వరరావు సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజలకు సేవ చేయడానికే వచ్చామని స్పష్టం చేసే సిఎం చంద్రబాబు దక్షత ప్రశంసనీయమన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజాదరణ పెరుగుతోందని అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలుపై ప్రజలు సంతోషంతో ఉన్నారని ఆయన వెల్లడించారు.



## బడుగుల ఆశాజ్యోతి పూలేకు ఘన నివాళి

**బాపట్ల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగాయి.



జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ సమాజంలో వేళ్లూనుకున్న కుల వివక్ష, అంటరానితనం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి పూలే అని కొనియాడారు. సతీసహగమనం, వితంతువుల పట్ల వివక్షను ఎదిరించి మానవ హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. నేటి యువత పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, కులరహిత సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి సీఐ నారాయణ, సోషల్ మీడియా సీఐ సూర్యనారాయణ, మహిళా పీఎస్ సీఐ ఉమేష్, ఆర్.ఎస్.ఐ శ్రీనివాసరావు, ఎస్పీ సీసీ హరికృష్ణ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూలేకృషి స్ఫూర్తిదాయకం

**రేపల్లె, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మహిళా సాధికారత,అంటరానితనం నిర్మూలన కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి స్ఫూర్తిదాయకమని రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకా పూర్ణచంద్రరావు అన్నారు.శనివారం రేపల్లె బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతీయ సామాజిక సంస్కర్త,రచయిత,విప్లవకారుడైన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు.పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి



ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె బార్ అసోసియేషన్ కార్యవర్గం,సీనియర్,జూనియర్ న్యాయవాదులు వై.రాజేష్,పెదపల్లి జాన్ హనోక్,పి.నాగాంజనేయులు,జి.విజయ కుమారి,ఎ. సూరిబాబు,ఎండి జహంగీర్ బేగ్,కోనేరు మమత,కేసన రామస్వామి,దారం సాంబశివరావు కె.వి.గోపాల్‌రావు,గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్,ఐజ,షేక్ రబ్బాని,డి.రమేష్ రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పై పోలీసులకు ఫిర్యాదు

**గుంటూరు విద్య ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ చెరుకూరి తిరుపతిరావు సూచనలతో గుంటూరు జిల్లా అధ్యక్షుడు తుంగ యశ్వంత్ యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయితీ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిన మల్లికార్జున ఖర్గే అస్సాం ఎన్నికల ప్రచారంలో భాగంగా ముస్లిం సామాజిక వర్గాలని రెచ్చగొట్టే విధంగా బిజెపి ఆర్ఎస్ఎస్ మీద చేసిన విద్వేష పూర్వక వ్యాఖ్యలని ఖండిస్తూ జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి అలహరి శ్రీనివాసు కి మల్లికార్జున్ ఖర్గ మీద ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ సబ్కా సాత్ సబ్కా వికాస్ ప్రేరణతో బిజెపి అందర్నీ కలుపుకుపోతున్న ఈ సమయంలో సమాజంలో హిందూ ముస్లింల మధ్య విద్వేష లను రెచ్చగొట్టే విధంగా ఆయన మాట్లాడిన మాటల మీద చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు తుంగ యశ్వంత్ మాట్లాడుతూ దేశ సమైక్యత జాతీయవాద భావాలను మాత్రమే నేర్పే ఆర్ఎస్ఎస్ మీద నిందలు వేయటం అనేది చాలా బాధాకరమైన విషయం ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు పోలీసులు ఆర్మీతో పాటుగా ఆర్ఎస్ఎస్ యువకులు కొన్ని వందల సందర్భాలలో వారికి సహాయ సహకారాలు అందించారు లాంటి ఆర్ఎస్ఎస్ ని బిజెపిని బతకనివ్వకండి తొక్కేయండి అని ముస్లింలను రెచ్చగొట్టే విధంగా కాంగ్రెస్ అధ్యక్షులు చేసిన తీవ్రమైన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం వారి మీద చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసు వారిని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర సోషలమీడియా కో కన్వీనర్ శ్రీనివాస్ జిల్లా నాయకులు కొచ్చర్ల శ్రీ దుర్గ, గణ, ఆనంద్ రాధాకృష్ణ స్వప్న తో పాటుగా ఓ బి సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి చరక కుమార్ గౌడ్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు రావూరి లక్ష్మి నారాయణశర్మ, నాయకులు శ్రీను నాయక్ అబ్రహం కామేపల్లి వెంకటేశ్వర్లు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## ఎస్టీ కాలనీలో చందోలు ఎస్సై పల్లెనిద్ర

**పిట్టలవానిపాలెం,ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ప్రజల భద్రతే లక్ష్యంగా, నేరాల నియంత్రణే ధ్యేయంగా పోలీసు శాఖ వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ఇందులో భాగంగా మండల పరిధిలోని చందోలు ఎస్టీ



కాలనీలో శనివారం రాత్రి చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ ఖిపల్లెనిద్రఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి రాత్రి సమయాన్ని గడిపిన ఆయన, గ్రామస్థులతో ముఖాముఖి మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు.వ్యసనాలకు దూరంగా.. చట్టాలకు లోబడి..యువత పెడదారి పట్టకుండా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఎస్సై పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, వీటివల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా జీవితాలు చిన్నాభిన్నమవుతాయని హెచ్చరించారు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని, తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు.భద్రతపై విజ్ఞప్తి:గ్రామంలో చోరీలు, దొంగతనాల నివారణకు ప్రజల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటి ముందు, ప్రధాన వ్యాపార కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల నేరస్తులను పట్టుకోవడంసులభతరమవుతుందని తెలిపారు

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

**నగరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని నగరం ఎస్సై బండ్ల భార్గవ్ అన్నారు. శనివారం



సిరిపుడి గ్రామంలో నాగమ్మ కొట్టు సెంటర్ వద్ద బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల ప్రకారం శిరోరక్ష ప్రాణరక్ష లో భాగంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి ప్రయాణం చేయాలని తెలిపారు. మోటర్ వెహికల్ చట్టం ప్రకారం హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే 1000 రూపాయలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే వాహనం నడిపితే 5000, మద్యం సేవించి వాహనాల నడిపినట్లయితే జరిమానా, శిక్ష, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడినట్లయితే 1500 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుండి ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్‌యులో ఘనంగా ముగిసిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ విజయోత్సవ వేడుక

తాడేపల్లి,ఏప్రిల్ 11,ప్రభాతవార్త : మండల పరిధిలోని వడ్డేశ్వరంలోని కె.ఎల్.యూనివర్సిటీలో శనివారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ విజయోత్సవ వేడుకలు విద్యార్థులు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ




మాట్లాడుతూ జాతీయంగా ప్లేస్‌మెంట్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఈ ఏడాది కూడా తమ వర్సిటీ విద్యార్థులు 10శాతం ప్లేస్‌మెంట్స్ సాధించగలిగారని హర్షం వ్యక్తంచేశారు.అంతర్జాతీయ కంపెనీ నెక్స్‌ఫర్ట్‌లో తమ విద్యార్థి సాత్విక్ రూ.81లక్షల వార్షిక ప్యాకేజీ సాధించడం అత్యంత గర్వకారణమన్నారు.అలాగే వివిధ జాతీయ,అంతర్జాతీయ కంపెనీలు నిర్వహించిన ప్లేస్‌మెంట్స్ డ్రైవ్‌లో రూ.52లక్షలు, 44, 40, 34లక్షల వార్షిక ప్యాకేజీలను తమ విద్యార్థులు సాధించినట్లు యూనివర్సిటీ డాక్టర్ పార్థసారథి వర్మ తెలిపారు.150మంది విద్యార్థులు రూ.25లక్షలు,630 మంది విద్యార్థులు రూ.15లక్షలు వార్షిక ప్యాకేజీలను దక్కించుకున్నారని పేర్కొన్నారు.ప్రముఖ కంపెనీలైన గూగుల్,హితాచి,తోషిబా,అమెజాన్,సర్వీస్ నౌ, జెపి మోర్గాన్ లాంటి 342కంపెనీలు ఈ ఏడాది యూనివర్సిటీలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ డ్రైవ్ నిర్వహించారని వీటి ద్వారా 6వేల 300మందికి పైగా ప్లేస్‌మెంట్స్ ఆఫర్స్ పొందారని,4వేల 750మంది విద్యార్థులు ప్లేస్‌మెంట్ సాధించారని ఆయన వెల్లడించారు.వర్సిటీ ప్లేస్‌మెంట్స్ విభాగం డీన్ డాక్టర్ ఎన్‌బివి ప్రసాద్ మాట్లాడుతూ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కోసం గత 20ఏళ్ళుగా విద్యావిధానంలో,ప్రణాళికల్లో ఎన్నో మార్పులు తీసుకొచ్చామన్నారు.వర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.వెంకట్రామ్ మాట్లాడుతూ గత 16సంవత్సరాలుగా అర్హత పొందిన విద్యార్థులందరికీ యూనివర్సిటీ 100శాతం ప్లేస్‌మెంట్స్ అందించడం గర్వకారణంగా ఉందన్నారు. కార్యక్రమంలో జే.పి.మోర్గాన్ కంపెనీ నుంచి అపూర్వ అరవింద్ నాయుడు,మోసాక్యూ కంపెనీ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ హిరో ఇషిదా,అమెజాన్ కంపెనీ ఆసియన్ అధికారి జగదీష్,అమెజాన్ సీనియర్ ఇంజనీరింగ్ మేనేజర్ చలసాని కిరణ్,యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు,నైపుణ్యాల విభాగం డీన్ డాక్టర్ శ్రీనాథ్,ఎం.హెచ్.ఎస్.డీన్ డాక్టర్ కిషోర్‌బాబు,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు ఆదర్శనీయం : అనగాని



**రేపల్లె, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** భారత దేశంలోని అగ్రగణ్య సంఘ సంస్కర్త,కుల నిర్మూలనవాది,విద్యావేత్తగా రాణించిన మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు ఆదర్శనీయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత అనగాని శివప్రసాద్ అన్నారు.పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ సామాజిక అసమానతలను ప్రశ్నించేలా రచనలు చేశారని చెప్పారు.1888లో సామాజిక సేవకు గుర్తింపుగా మహాత్మా అనే బిరుదుతో సత్కారం పొందడం అభినందనీయమన్నారు.మహిళా విద్యాభివృద్ధికి నాంది పలికారని శివప్రసాద్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పంతాని మురళీధర్,నల్లూరి అజయ్‌కుమార్,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకలలో సిపిఎం కార్యదర్శి సిహెచ్ మణిలాల్,సిపిఎం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిడుముక్కల గ్రామానికి 128మంది ముత్తైదువులతో శోభాయాత్ర

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని అష్టలక్ష్మీ మందిరం నుండి ఆలయ నిర్వాహకులు ప్రధానార్చకులు మర్రిపాటి ప్రసాద్ బృందం నిర్వహణలో ఉదయం గోపూజ,శ్రీచక్ర మహామేరుకు విశేషాభిషేకార్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులు శ్రీలక్ష్మీనారాయణులను విశేషంగా అలంకరించి





రథయాత్ర ముందు నడవగా 128మంది ముత్తైదువులు కలశాలతో ఆలయం నుండి శంకరవిలాస్ వరకు శోభాయాత్రగా బయలుదేరి 4బస్సుల్లో నిడుముక్కల గ్రామానికి చేరుకున్నారు.మర్రిపాటి ప్రసాద్ మాట్లాడుతూ నిడుముక్కల గ్రామంలోని శ్రీఅష్టలక్ష్మీ గోశాలలో పుంగనూరు గోమాతలకు ఏర్పాటు చేసిన భవనంలో ఆదివారం ఉదయం హంపి వీరూపాక్ష పీఠాధిపతులు శ్రీవిద్యారణ్య భారతీ స్వామి ఆధ్వర్యంలో 1108మంది ముత్తైదువులు పాల్గొని 1108కేజీల కుంకుమతో విశేష పూజలు నిర్వహిస్తున్న క్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని గోమాత కృపకు పాత్రులు కావాలని కోరారు.

# నటనా చాతుర్యంతో ప్రేక్షకులను అలరింప చేస్తున్న నాటకోత్సవాలు

**యడ్లపాడు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగరావుపాలెం గ్రామంలో నిర్వహించుతున్న కొండవీటి కళాపరిషత్ 27వ జాతీయ స్థాయి అహ్వాన నాటికల పోటీలు కళాకారుల నటనా చాతుర్యంతో ప్రేక్షకులను అలరింప జేస్తున్నాయి. రెండవ రోజు నాటకోత్స వాలలో భాగంగా స్వర్ణ సూర్యా డ్రామా లవర్స్ హైదరాబాద్ వారి స్త్రీమాత్రే నమ: నాటిక మూలకథ పూర్ణిమా పెమ్మరాజు, రచన, దర్శకత్వం ఉదయ భాగవతుల నిర్వహించారు. తదుపరి విజయవాడ సాంస్కృతిక సమితి వారి మమ్మల్ని



బ్రతకనివ్వండి నటికను శుభమంచి కోటేశ్వరరావు నిర్వహించారు.

తరమెల్లి పోతున్నదో : మరణం తరువాత కూడా బ్రతికేవాడే నిజమైన మనిషి. "తోడు నీడగ ఉంటేనే బలంగా తోబుట్టువు పుట్టుక... అది తెలియన వాడికి ఆస్తులు అంతస్తులు ఉన్న ఒంటరే ఇకా.." దశరధరామయ్య, శేషయ్య ఇద్దరు ప్రాణ స్నేహితులు.. శేషయ్య తండ్రి తనని బాగా చదివిస్తాడు, శేషయ్య ఉపాధ్యాయుడి వృత్తిలో రిటైర్ అవుతాడు. కాని దశరధరామయ్య పేదరికంలో పుట్టడం వలన తన తండ్రి చదివించడు. కూలీ నాలీ చేసుకొని బ్రతుకుతాడు. దశరధరామయ్యకు ఇద్దరు కుమారులు పెద్దవాడు రాఘవరావు, రెండవ వాడు రంగనాధం, భార్య చిన్న వయస్సులోనే మరణిస్తుంది, శేషయ్యకు, దశరధరామయ్య ఇతన ఇద్దరు కుమారులలోఒకడైన మా రాతలు మార్చాలిరా అందుకు నా ప్రాణాన్ని అయినా పణంగా పెట్టి చదివిస్తాను అని మాటిస్తాడు.. దశరధరామయ్య పెద్దకొడుకు రాఘవరావు బాగా చదువుతాడు. చిన్న కుమారుడు కూడా బాగానే చదువుతాడు. కాని రాఘవరావు అన్నిటిలోను స్టేట్ ఫస్ట్ ర్యాంకులో ఉంటాడు. వాడి పై చదువులకు ఫీజులు కట్టటానికి అప్పుడప్పుడు చిన్న కుమారుడిని స్కూల్, కాలేజికి సెలవు పెట్టించి కూలి పనికి తీసుకెళ్ళేవాడు. ఉన్న ఒక ఎకరం, ఇల్లు అమ్మి రాఘవరావుని పట్టణంలో ఖరీదైన కాలేజీలో చదివిస్తాడు. ఇల్లు, వాకిలి లేని దశరధ రామయ్య ఆఊరిలో రాజు గారి 100 ఎకరాల చేపల చెరువు కాపలాగా ఉంటూ.. ఫీజులకని రాజు గారి వద్ద అప్పుచేస్తాడు. అర్ధాంతరంగా దశరధరామయ్య చనిపోతే ఆబాకీ తీర్చటానికి రంగనాధం చదువు మధ్యలోనే ఆపేసి బాకీ తీర్చి అన్నను చదివిస్తాడు. కాలానుగుణంగా అన్న రాఘవరావు మూడు జిల్లాల ఆఫీసరు అవుతాడు. తమ్ముడు అన్న సంపాదించిన 50 ఎకరాలు పొలం పండిస్తూ ఉంటాడు. వదిన లక్ష్మి, రంగనాధాన్ని అతని భార్య అనసూయని ఇంట్లో పనివాళ్ళులాగా చూస్తుంది. అది గమనించిన అన్న తమ్ముడిని ఇంట్లో నుండి వెళ్ళగొడితే బయట హాయిగా బ్రతుకుతారనే ఉద్దేశ్యంతో ఇంట్లో నుండి పంపి వేస్తారు. భార్య లక్ష్మీకి తెలియకుండా వెనకాలే వెళ్ళి లక్ష్మి చిన్న అన్నయ్య మామగారి ఇంట్లో ఒక పోర్షన్ లో అద్దెకు ఉంచుతాడు. ఇల్లు కొనిపెట్టి, పొలం కొంత రాసిస్తానని చెప్పి వస్తాడు. కాని ఆ ఇల్లు ఖాళీ చేసి ఎవ్వరికి చెప్పకుండా వెళ్ళిపోతాడు. వాడికోసం లక్ష్మీ చిన్న అన్నయ్య ద్వారా వాకబ్ చేస్తూనే ఉంటారు. రంగనాధం తప్పించుకొని తిరుగుతాడు. ఒక రోజు శేషయ్య మాస్టారు గుంటూరు రైల్వే స్టేషన్ లో దిగి ఆటోలు స్ట్రైక్ అయితే రిక్షా ఎక్కి డి.ఇ.ఓ ఆఫీసుకు వెళతాడు. డబ్బులు ఇవ్వబోయి చూస్తే రంగనాధం మొఖానికి మాస్క్ ధరించి ఉంటాడు. ఏమిటిరా ఇది అని... కుటుంబము గురించి తెలుసుకొని, అన్న రాఘవరావును నిలదీస్తాడు, అప్పటికే రాఘవరావు తన ఇద్దరు కొడుకులు క్రికెట్ బ్యాట్ కోసం కొట్టుకొని రంగనాధాన్ని ఇంట్లో నుండి పంపించిన విషయాన్ని లక్ష్మీ వద్ద పెద్ద కొడుకు అడిగి నిలదీస్తాడు. ఆ బాధలో ఉన్న రాఘవరావుకు మాస్టారు మాటలు చెంప దెబ్బలా తగిలింది.. ఆస్థిని 4గురు పిల్లల పేర వ్రాయించి రంగనాధం ఇంటికి వెళ్ళే సరికి రంగనాధం చనిపోతాడు. చేసిన తప్పుకు ప్రాయశ్చిత్తం చేసుకోనీయమని రంగనాధం శవాన్ని మన ఊరు తీసువెళదామని మరదలు అనసూయని అడుగగా.. ఎవరో డబ్బుతో అనాధ శవంగా సాగనంపటం నాకు ఇష్టంలేదు. ఆయన ఆస్తి నాదగ్గర ఉంది అని తాళి చూపిస్తుంది. దీనిని అమ్మి కర్మ కాండలు జరుపుతానని రాఘవరావుని నిలదీస్తుంది. లక్ష్మీ, రాఘవరావు ఇద్దరు కలిసి ప్రాధేయపడి అనసూయ కాళ్ళు పట్టుకోబోతారు. చెలించిన అనసూయ నాకు నా బిడ్డలకు మీరు తప్పా ఇంకా ఎవరు ఉన్నారంటు బోరున ఏడుస్తుంది. అక్కడకు వచ్చిన శేషయ్య మాస్టారు.. బాధపడి తండ్రి సంపాదించిన ఆస్తులు, అంతస్థులు పంచుకోవచ్చు గాని, చదువుని పంచుకోలేమని, ఆస్తులు పంచుకునే విషయంలో కొంతమంది అన్నతమ్ములు జీవితాంతం. పలకరించు కోరని వారి వారి ఇళ్ళల్లో ఫంక్షన్లు జరిగిన ఊరందరిని పిలుస్తారని, తోడబుట్టిన వారిని పిలవరని ఇదేనా ఒకే గర్భాన పుట్టిన వారి బంధం, రక్త సంబంధం "తరమెల్లిపోతుందో" అని చెప్పినా వినని సమాజానికి ఈ తరం వెళ్ళిపోతే రానున్న తరాల సంగతేంటని హెచ్చరిస్తాడు. రచన, ధర్వకత్వం బొమ్మిడి రామకృష్ణ, కరణ సురేష్ మెమోరియల్ థియేటర్స్ గుంటూరు వారు ప్రదర్శించారు.

# సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడు పూలే : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** భారతీయ సమాజంలో సమానత్వం, విద్య, సామాజిక న్యాయంతోనే అణగారిన వర్గాలకు నిజమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లభిస్తాయని విశ్వసించి, వాటికోసం ధృఢ చిత్తంతో, పట్టుదలతో పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాజిక న్యాయం, సమానత్వం, విద్యాహక్కుల కోసం పాటుపడ్డారు. జ్యోతిరావు పూలే సామాజిక న్యాయం, సమానత్వం, విద్యాహక్కుల కోసం పాటుపడ్డారని, ముఖ్యంగా బాలిక విద్యను ప్రోత్సహించారని, 1948లోనే పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించారని ప్రత్తిపాటి చెప్పారు. దళిత, బలహీనవర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు పూలే పలు పాఠశాలలు ప్రారంభించారన్నారు. నాటి కాలంలో రైతులకు జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా కూడా ఆయన పోరాటం సాగించారని, అన్నదాతల ఆర్థిక స్వాతంత్రం కోసం ఆయన తీవ్రంగా శ్రమించారని ప్రత్తిపాటి తెలిపారు. సంఘసంస్కర్త పూలే చూపిన మార్గంలోనే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు, బీసీలు.. దళితుల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే బీసీల రక్షణ చట్టం తీసుకురానున్నారని, దాంతో బలహీనవర్గాల హక్కులకు మరింత బలం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో



కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీసీ నాయకులు తుపాకాల అప్పారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బేరింగ్ మోలాలి, తన్నీరు పుల్లారావు, మాధవ్ సింగ్, బీసీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో రోటరీ క్లబ్ అద్భుత పనితీరు కనబరుస్తోంది : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** సామాజిక సేవలో పట్టణ రోటరీ క్లబ్ అద్భుత పనితీరు కనబరుస్తోందని, పేద, మధ్యతరగతి వర్గాలకు తమవంతు చేయూతనందిస్తూ, సమాజ ప్రగతికి తమవంతు కృషి చేస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన స్థానిక రోటరీ క్లబ్ వారు ఏర్పాటుచేసిన ట్రై సైకిళ్లను దివ్యాంగులకు అందచేశారు. 15 సైకిళ్లను స్వయంగా అర్హులకు అందించిన ప్రత్తిపాటి.. అనంతరం వారిని పేరుపేరునా పలకరిస్తూ.. వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు. సమాజంలో దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కారని, వారి ప్రతిభను.. తెలివితేటల్ని గుర్తించిన ఏకైక నాయకుడు చంద్రబాబేనని ప్రత్తిపాటి చెప్పారు. ఇటీవలే దివ్యాంగ శక్తి పథకం అమలుతో ప్రభుత్వం వారికి మరో మంచి కానుక అందించిందన్నారు.



కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీసీ నాయకులు తుపాకాల అప్పారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బేరింగ్ మోలాలి, తన్నీరు పుల్లారావు, మాధవ్ సింగ్, బీసీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఆరోగ్యానికి మంచి రెమిడీ : ఎమ్మెల్యే

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త ::** నరసరావుపేట అమరావతి షటిల్ కమిటీ వారి ఆధ్వర్యంలో డబల్ షటిల్ టోర్నమెంట్ ( నాన్ మెడలిస్ట్ ఇన్విటేషన్) ను శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు. శనివారం వారు మాట్లాడుతూ క్రీడలు



ఆరోగ్యానికి మంచి రెమిడీ అని తెలియజేశారు. షటిల్ కోర్టును మంచిగా తీర్చదిద్దిన కమిటీ సభ్యులకి శుభాకాంక్షలు తెలియచేశారు.రాబోయే రోజుల్లో అమరావతి కమిటీ సభ్యులకి శాశ్వత షట్టిల్ కోర్టు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అమరావతి షటిల్ కోర్టు సభ్యులు రాబోయే రోజుల్లో యువతరాన్ని క్రీడల వైపు మళ్లిస్తూ రానున్న రోజుల్లో మంచి క్రీడాకారులను తయారు చేయాలని సూచించారు . కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు రాయల శ్రీనివాసరావు, రావేల సత్యనారాయణ, యోగాంజనేయ శర్మ, కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రియలిస్టిక్ రాజధాని మావిగన్ గ్రాఫిక్స్ రాజధాని అమరావతి : డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

**నరసరావుపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైతే మావిగన్ రాజధాని గురించి మాట్లాడారో అప్పటినుంచి ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుందని వైయస్సార్సీపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మచిలీపట్నం విజయవాడగుంటూరు పెద్ద,పెద్ద నగరాలని, ఈ ప్రాంతంలో ఉన్న పోర్టును కూడా అభివృద్ధి చేసుకుంటే ఎంతో అద్భుతంగా ఉంటుందన్నారు. ప్రపంచంలో ఏ రాజధాని ప్రాంతం చూసిన పోర్టులు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ రాజధాని నగరాలు బాగా అభివృద్ధి చెందుతున్నాయని, మనకు మంచి తీర ప్రాంతం కూడా ఉన్నది కాబట్టి ఈ ప్రాంతం బాగా అభివృద్ధి చెందుతుందన్నారు.చత్తీస్గఢ్ రాష్ట్రంలో నయా రాయపూర్ లో 15 ఏళ్ల క్రితం రాజధాని కట్టారని, ఇప్పటికీ అక్కడ ప్రజలు ఎవరు నివసించడం లేదన్నారు., ఆఫీసులు మాత్రమే నడుస్తున్నాయని ఉద్యోగస్తులు ఉదయం వచ్చి సాయంత్రం తిరిగి పదిహేను కిలోమీటర్ల దూరంలో ఉన్న రాయపూర్ నగరానికి వెళ్లిపోతారని, రాజధాని నయా రాయపూర్ లో ప్రజలు ఎవరు నివసించరని, అమరావతి కూడా అదే విధంగా తయారవుతుందన్నారు.మావిగన్ పై ఆలోచన చేయాలని మాడభూషి శ్రీధర్ చట్టాలు తెలిసిన వ్యక్తి అని ఆయన మావిగన్ను సపోర్ట్ చేస్తూ మాట్లాడితే ఈయన మీద తెలుగుదేశం కార్యకర్తలు తీవ్రంగా ట్రోల్ చేస్తూ బూతులు తిట్టే కార్యక్రమం చేస్తున్నారని తెలిపారు. రాజధాని ప్రాంతం పూర్తి కావడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో తెలియదని ,చిన్నపాటి వర్షం పడితేనే మునిగిపోయే ప్రాంతంలో లక్షల కోట్లు తీసుకెళ్లి పోస్తున్నారని విమర్శించారు.అభివృద్ధి చెందిన పట్టణాలలో రాజధాని ప్రాంతాన్ని పెడితే మీకు వచ్చిన ఈ ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు ?300 కోట్లు ఖర్చుపెట్టి మెడికల్ కాలేజీలు కట్టడానికి డబ్బులు లేవు గాని ..లక్షల కోట్లు రాజధాని నగరాన్ని ఎక్కడ నుంచి తీసుకొస్తారని నిలదీశారు.కేవలం ప్రజల్ని గ్రాఫిక్ మాయాజాలంలో ఉంచుతున్నారని తెలిపారు. రాజధాని ప్రాంతంలో సామాన్యుడు నివాసం



ఉండే పరిస్థితి లేదని,సామాన్యుడు నివసించే అవకాశం లేని ప్రాంతం రాజధాని ఎలా అవుతుందని ,ప్రజలందరూ ఆలోచన చేయాలన్నారు. ఒక సామాజిక వర్గాన్ని వెనకేసుకొస్తూ మాట్లాడిన ఎంపీ రేణుకా చౌదరి పై కాంగ్రెస్ పార్టీ వాళ్ల చర్యలు తీసుకోవాలన్నారు.కేవలం మావిగన్ టాపిక్ నుండి డైవర్ట్ చేయడానికే..అచ్చం నాయుడు మరియు ఏబీఎన్ రాధాకృష్ణ తీవ్రమైన పదజాలంతో దూషణలకు పాల్పడుతున్నారని మావిగన్ అనేది రియలిస్టిక్ రాజధాని అని అమరావతి అనేది గ్రాఫిక్ రాజధాన్నారు.మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు నాయుడు కూడా మావిగన్ పై 45 నిమిషాలు చర్చించాడు అంటే మావిగన్ అనేది కచ్చితంగా మంచి రాజధాని ప్రాంతం అవుతుందని, దీనిపై ప్రజలందరూ ఆలోచన చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు.

# పోలీసు శాఖకు అండగా అసిస్ట్

**-3 బొలెరో వాహనాల పంపిణీ - కృష్ణ హరీష్‌ను సన్మానించిన ఎమ్మెల్యే బాలకృష్ణ**

**చిలకలూరిపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** సామాజిక బాధ్యతలో భాగంగా అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ పోలీసు శాఖకు అండగా నిలిచింది. సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచేందుకు, నిఘాను పటిష్టం చేసేందుకు ఆ సంస్థ మూడు నూతన బొలెరో వాహనాలను విరాళంగా అందజేసింది.




**సిఎస్ఆర్ నిధులతో వాహనాల కొనుగోలు**

హిందూపురం టౌన్1, టౌన్2 మరియు రూరల్ పోలీస్ స్టేషన్ల అవసరాల నిమిత్తం ఒక్కొక్కటి 11 లక్షల రూపాయల విలువైన మూడు బొలెరో వాహనాలను అసిస్ట్ సంస్థ తన నిధుల నుండి సమకూర్చింది. ఏప్రిల్ 6, 2026న ఈ వాహనాలను పోలీసు శాఖకు అధికారికంగా అప్పగించారు. కృష్ణ హరీష్‌ను సన్మానించిన ఎమ్మెల్యే బాలకృష్ణనియోజకవర్గ అభివృద్ధికి, పోలీసు యంత్రాంగానికి సహకరిస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ జె.కృష్ణ హరీష్ ని స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఘనంగా సన్మానించారు. సంస్థ చేస్తున్న సామాజిక సేవలను బాలకృష్ణ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. పాల్గొన్న జిల్లా ఎస్పీ మరియు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీఎస్. సతీష్ కుమార్ పాల్గొని వాహనాలను ప్రారంభించారు. శాంతిభద్రతల పరిరక్షణలో దాతల సహకారం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు మరియు భారీ సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రోసూరులో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**క్రోసూరు,ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** పెదకూరపాడు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, క్రోసూరులో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పూలే సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# ఫేక్ హాల్ టికెట్లు పై వివరాలు తెలిపిన విట్ కళాశాల యాజమాన్యం

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** గుంటూరు ఆక్స్ఫర్డ్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఫేక్ హాల్ టికెట్లు జారీ చేసిన అంశంపై స్థానిక విట్ కళాశాల యాజమాన్యం శనివారం వివరణ ఇచ్చింది.విలేకరుల



సమావేశం లో కే ఎస్ఆర్, డిఎస్ఆర్ మాట్లాడారు. గత కొంతకాలం నుండి విట్ జూనియర్ కాలేజీ గా తాము కొనసాగుతున్నామని ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజలకు,గుంటూరు నగరంలోని చంద్రమౌళి నగర్ పరిధిలో ఉన్న ప్లీస్టు విద్యా సంస్థలకు తమకు సంబంధం లేదన్నారు. అక్కడ ఆ కళాశాల విద్యార్థులకు జేఈఈ మెయిన్స్ సెక్షన్లో 2 పరీక్షకు సంబంధించి ఫేక్ హాట్ టికెట్లు ఇవ్వబడినట్లు తెలిసిందన్నారు . దీని వలన ఆ విద్యార్థులు పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోయినట్లు సమాచారం ఉందన్నారు.గతంలో మా సంస్థను కొంతకాలం ఆక్స్ఫర్డ్ విట్ అనే పేరుతో పిలిచారని వివరించారు.అయితే, ఆ పేరుతో కొన్ని పరిపాలనా మరియు ఇతర సమస్యలు ఎదురైనందున. మేము ఆ పేరును పూర్తిగా విరమించుకున్నామని పేర్కొన్నారు., ప్రస్తుతం విత్ జూనియర్ కళాశాల పేరుతో స్వతంత్రంగా కొనసాగుతున్నామన్నా రు.గుంటూరులోని ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థతో మా సంస్థకు ఎటువంటి సంబంధం లేదని అన్నారు.మా సంస్థకు గుంటూరులో కూడా స్వంత బ్రాంచ్ ఉన్నది. అది పూర్తిగా మా నిర్వహణలోనే పనిచేస్తోందన్నారు .విద్యార్థులు, తల్లిదండ్రులు ఇటువంటి సంఘటనలపై అపోహలకు గురి కాకుండా, సంబంధిత సంస్థల వివరాలను ధృవీకరించుకుని నిర్ణయాలు తీసుకోవాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ సాంబశివరావు, డి.శ్రీనివాసరావు, రంగారావు, సిహెచ్ .రాజారెడ్డి లు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ పండరీపురం ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

**చిలకలూరిపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరీ క్లబ్ ఆ పండరీపురం ఆధ్వర్యంలో గ్రాండ్ వెంకటేష్ కన్వెన్షన్ హాల్లో దివ్యాంగులకు మూడు ట్రైస్పైకిల్స్ పంపిణీ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిల్లోస్ స్కూల్ డైరెక్టర్ గట్టుపల్లి రాజేష్, సభాధ్యక్షులుగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు బోనం వెంకటేశ్వర్లు వ్యవహరించారు బిజిఆర్ సంస్థ, క్లబ్ అధ్యక్షులు బోనం వెంకటేశ్వర్లు, రొటేరియన్ తంగెళ్ళ భూలక్ష్మి ఆర్థిక



సాయంతో దివ్యాంగులకు ఈ ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఎలెక్ట్ ప్రెసిడెంట్ లంక ఆదినారాయణ రెడ్డి అసిస్టెంట్ గవర్నర్ పోలిశెట్టి రాఘవయ్య, కార్యదర్శి మనోజ్ కుమార్, చెంచు పున్నయ్య, సింగారావు, ధూళిపాల శ్రీకాంత్, ప్రసాదరాజు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలు

**చిలకలూరిపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** స్థానిక ఎన్టీఆర్ కాలనీ ఆరో వార్డులో బి.సి.ఐక్య సంఘర్షణ సమితి వేదిక కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని బీసీ ఐక్య సంఘర్షణ సమితి ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ ఆదిమూలం గురుస్వామి యాదవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ బీసీల ఆరాధ్యదైవం మహాత్మా జ్యోతి రావు పూలే అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన భారత దేశ తొలి సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు మాగులూరి శివ, రామాంజనేయులు, హరికృష్ణ, ఆలా నరేంద్ర, అధిమూలం భ్రమరాంబా, ఆలా భూలక్ష్మీ , రాగిపూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు ను కలిసిన ఏపీ బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**నరసరావుపేట టౌన్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** :బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబునాయుడు ని



శుక్రవారం నాయకులు కలిశారు. పలు అంశాలను సీఎంకు వారు తెలియజేశారు.ఏప్రిల్ లో జరగబోయే కుల జనగణన,బిసిరక్షణ చట్టం, సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో బిసి భవన్, హాస్టల్స్ సొంత భవనాల పై మాట్లాడారు.2029 నియోజకవర్గాల పునర్విభజన జరిగితే నరసరావుపేట అసెంబ్లీ సీటును బీసీలకు రిజర్వ్ సీటుగా కేటాయించాలని కోరారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాసరావు, సంఘం నాయకులు తెలియజేశారు.

# వైకాపా జిల్లా పబ్లిసిటి వింగ్ కార్యదర్శిగా తాయానాయుడు

**గురజాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** వైకాపా జిల్లా పబ్లిసిటి వింగ్ కార్యదర్శిగా మండలంలోని తేలుకుట్ల గ్రామానికి చెందిన తాయా వెంకటేశ్వర్లు నాయుడు నియమితుల య్యారు. అలాగే వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శిగా మండలంలోని అంబాపురంకు చెందిన వేలమూరి సైదారెడ్డి నియమితులైనట్లు పార్టీ



జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తమపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుతూ పార్టీ అభివృద్ధిలోకి తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. గ్రామీణ స్థాయిలో ప్రజలను కూడా ప్రోత్సహించడమే వైకాపా లక్ష్యమన్నారు. తమకు పదవులు రావడానికి కృషి చేసిన గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డిలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైకాపా నేతలు, కార్యకర్తలు వారికి అభినందనలు తెలిపారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**చిలకలూరిపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ప్రముఖ సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా చిలకలూరిపేటలో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం ఘన నివాళులు అర్పించారు.ఆయన జయంతిని ప్రజాప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోందన్నారు. సామాజిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా పూలే. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ



సాధనకు అందరం కృషిచేద్దాం అని రావు సుబ్రహ్మణ్యం అన్నారు.చిలకలూరిపేట బిసి సంక్షేమ సంఘం నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఉప్పాల భాస్కర్ రావు,మారుబోయిన శ్రీనివాసరావు,పేరుబోయిన శ్రీనివాసరావు, కస్తూరి వెంకటేశ్వర్లు, నిడమానూరి హనుమంతరావు, అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు, ఉప్పాల మునేశ్వరరావు పలువురు నేతలు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి ఘన నివాళులు

**గుంటూరు విద్య ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** గుంటూరు లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం కి బహుజన సమాజ్ పార్టీ నాయకులు తో కలిసి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరగాని ఏడుకొండలు ఘన నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ దళిత బహుజన వర్గాల పట్ల చిన్నచూపు చూస్తున్న రోజుల్లో వారి పక్షాన నిలబడి ఎన్నో సంఘ సంస్కరణ లు చేసిన మహాత్మా పూలే చిరస్మరణీయుడు అని కొనియాడారు. సమానత్వం కోసం పోరాటం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని విద్యే సమాజ మార్పుకు ఆయుధం అని నమ్మిన జ్యోతిబా పూలే ఆలోచనలను, ముందుకు తీసుకు వెళ్ళాలనీ ఈ సందర్భంగా వరగాని ఏడుకొండలు యువతకు పిలుపునిచ్చారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన పూలే మన అందరికి స్ఫూర్తి అని కొనియాడారు.సమానత్వం కోసం మొదటి అడుగు వేసిన జ్యోతిరావు పూలే మార్గం అందరికీ ఆదర్శం అన్నారు. విద్య, సమానత్వం, స్వాభిమానమే పూలే సందేశం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ లాయర్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ పేరాల జయచంద్ర, రాష్ట్ర కార్యదర్శి కూరపాటి సుబ్బారావు, బాంసెఫ్ జిల్లా ఇంచార్జి కొల్లిపర ప్రసాద్, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శృంగారపాటి బాబురావు, అడ్వకేట్ పోకల వెంకటేశ్వరరావు, కొండవీటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాలు సిద్ధం

**రొంపిచర్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మండలంలో ని పొలాలకు సంబంధించి డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాలు సిద్ధమయ్యాయని తాహశీల్దార్ బండి నిర్మల తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో వారి వివరాలు తెలియజేశారు. మండలంలోని గోగులపాడు రైతుల డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్‌బుక్స్ సిద్ధమయ్యాయని వివరించారు. గోగులపాడు సచివాలయంలో రైతులకు ఈ డ్రాఫ్ట్ పాస్‌బుక్స్ పంపిణీ జరుగుతోందని చెప్పారు. ఆయా గ్రామాలలో రీసర్వే ప్రక్రియ పూర్తయిందని పేర్కొన్నారు.గ్రామంలో భూములు కలిగిన రైతులందరూ తమ డ్రాఫ్ట్ పాస్‌బుక్స్‌ను జాగ్రత్తగా పరిశీలించి, వ్యక్తిగత వివరాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సరిచేయించుకోవాలని తాహ సిల్దార్ బండి నిర్మల సూచించారు.



# బీసీ హక్కుల కోసం మంగళగిరిలో బీసీ ధర్మ దీక్ష

## బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభం






**మంగళగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ బీసీ ధర్మ దీక్ష పేరుతో ఆమరణ నిరాహార దీక్షను మంగళగిరిలోని బీసీవై పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేపట్టిన దీక్ష వ్యక్తిగత ప్రయోజనాల కోసం గానీ, రాజకీయ ప్రయోజనాల కోసం గానీ కాదని స్పష్టం చేశారు. గత ఫిబ్రవరి 22న జరిగిన"బీసీ సింహ గర్జన" సభలో రాష్ట్ర ప్రభుత్వానికి బీసీలకు సంబంధించిన ఐదు ప్రధాన డిమాండ్లను సమర్పించామని, నెలరోజులు గడిచినా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. బీసీ రక్షణ చట్టం అమలు, అమరావతి రాజధాని ప్రాంతంలో బీసీలకు 1000 ఎకరాల భూమి కేటాయింపు, బీసీ కార్పొరేషన్లకు నిధుల విడుదల, సమగ్ర కులగణన నిర్వహణ, విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, చట్టసభల్లో బీసీలకు 44 రిజర్వేషన్ అమలు వంటి ఐదు ప్రధాన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చే ముందు బీసీలకు హామీలు ఇచ్చిన ప్రభుత్వం, ప్రస్తుతం వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. బీసీలపై జరుగుతున్న దాడులు, అన్యాయాలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. అమరావతి రాజధాని అన్ని వర్గాల ప్రజలకు చెందాలని, కేవలం కొందరి సామాజిక వర్గాలకు మాత్రమే పరిమితం కాకూడదని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో బీసీలు కీలక పాత్ర పోషించినప్పటికీ వారికి తగిన ప్రాధాన్యం దక్కలేదని గుర్తుచేశారు. బీసీలకు ఇచ్చిన 44 రిజర్వేషన్ హామీని అమలు చేయాలని, అదే విధంగా అమరావతిలో భూముల కేటాయింపులో కూడా బీసీలకు సమాన న్యాయం చేయాలని కోరారు. తాము అడుగుతున్నవి పూర్తిగా న్యాయపరమైన డిమాండ్లేనని, ప్రభుత్వ అవినీతిలో ఎలాంటి వాటా కోరడం లేదని తెలిపారు. దీక్షను భగ్నం చేయడానికి ప్రయత్నిస్తే పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఈ పోరాటానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావు పూలే మునిమనవరాలు రమాకాంత్ పూలే పాల్గొన్నారు. పెద్ద ఎత్తున బీసీవై పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. డిమాండ్లు నెరవేర్చే వరకు దీక్ష కొనసాగుతుందని బోడె రామచంద్ర యాదవ్ స్పష్టం చేశారు.

# వాడవాడలా మహాత్మా జ్యోతీరావ్‌పూలే జయంతి వేడుకలు

## -పూలే జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి - అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు పూలే

**పొన్నూరు, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** మండల, పట్టణ పరిధిలో శనివారం మహాత్మాజ్యోతిరావ్‌పూలే జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయపార్టీల ఆధ్వర్యంలో, వివిధ సంస్థల ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా నాయకులు మాట్లాడుతూ పూలే జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అణగారిని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. ఐలాండ్ సెంటర్‌లోని జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు మాదల వెంకటేశ్వరరావు,బొర్రు రామారావు, ఆకుల సాంబశివరావు, బండ్లమూడి బాబూరావు తదితరులు మహనీయుని ఆశయాలను, ఆకాంక్షలను వివరించారు. తొలుత జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, కత్తుల రవికిరణ్, చలమశెట్టి సీతారామయ్య, దాసరి విజయకుమార్ తదితరులున్నారు.








**బిజెపి ఆధ్వర్యంలో......**

మండల పరిధిలోని దండమూడి గ్రామంలో జరిగిన జ్యోతిరావ్‌పూలే జయంతి వేడుకల్లో గంజేరుపల్లి సాంబశివరావు పాల్గొని జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, తద్వారా సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

**ఏఐటియుసి ఆధ్వర్యంలో......**

ఏఐటియుసి ఆధ్వర్యంలోజరిగిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ నిమ్న ప్రజలకోసం దేశంలో మొట్టమొదటి పాఠశాల స్థాపించి విద్యను అందించిన మహనీయుడు జ్యోతిరావ్‌పూలే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడపా వీర్రాజు, రవిబాబు, రామారావు, బాబూరావు, వెంకటేశ్వరరావు, మోషే, సుబ్బారావు, రాంబాబు తదితరులున్నారు.

**వైకాపా ఆధ్వర్యంలో.....**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు షేక్ నాజర్, చింతలపూడి మురళీకృష్ణ పాల్గొని మాట్లాడారు. సమసమాజస్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహాత్మాజ్యోతిరావ్‌పూలేని ప్రతి ఒక్కరూ మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఐలాండ్ సెంటర్‌లోని జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దక్కుమళ్ళరవి, మంచాల కృష్ణబాబు, అరుణ్‌బాబు, షేక్ మౌలాలి, పలగాని రమేష్, గేరా కుమారి, గేరా సంజీవ్, పీర్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్స్‌ఫర్డ్ జూనియర్ కళాశాల పై కఠిన చర్యలు

## నష్టపోయిన విద్యార్థులకు న్యాయం జరిగేలా ఉన్నత అధికారులకు అభ్యర్థన

**గుంటూరు విద్య, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** ఆక్స్ ఫర్డ్ జూనియర్ కళాశాలపై కఠిన చర్యలకు ఉపక్రమించడం జరిగిందని ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రాంతీయ తనిఖీ అధికారి (రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్) జి. సునీత తెలిపారు. వివిధ దిన పత్రికలలో ఆక్స్ ఫర్డ్ జూనియర్ కళాశాలపై ప్రచురితమైన వార్తలపై ఆర్.ఐ.ఓ స్పందిస్తూ ఆక్స్ ఫర్డ్ జూనియర్ కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కళాశాలలో సిబ్బంది, విద్యార్థుల నుంచి ఫీజులు సేకరించి, మోసపూరితంగా 15 మంది విద్యార్థులను జేఈఈ మెయిన్స్ కు, 43 మంది విద్యార్థులను నీట్ యూజీ 2026 కు నమోదు చేయలేదని గుర్తించడం జరిగిందని వివరించారు. ఇటువంటి సంఘటనలు గతంలో ఎప్పుడూ ఎక్కడా జరగలేదన్నారు. ఆక్స్ ఫర్డ్ జూనియర్ కళాశాలలో పనిచేసే మూర్తి అనే వ్యక్తి అక్రమాలు చేసినట్లు గుర్తించడం జరిగిందని చెప్పారు. తక్షణ విచారణ అనంతరం, ఆర్థిక మోసాలు, అనధికార ప్రాంగణంలో నిర్వహణ కారణంగా ఆక్స్ ఫర్డ్ జూనియర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలనే ఉద్దేశంతో షోకాజ్ నోటీసు జారీ చేశామన్నారు. బాధిత విద్యార్థులు, తల్లిదండ్రులు ఇప్పటికే కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ ఫిర్యాదు నమోదు చేశారని తెలిపారు. కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉందన్నారు. మోసానికి పాల్పడి నకిలీ హాల్ టికెట్లు జారీ చేసిన వ్యక్తిని శుక్రవారం అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. విచారణ నివేదికను బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యదర్శికి సమర్పించామని, కార్యదర్శి వెంటనే ఉన్నత విద్య కమిషనర్ జోక్యం చేసుకోవాలని ఆదేశించారని చెప్పారు. ఉన్నత విద్యా కమిషనర్ ( ఎన్ టి ఏ నోడల్ ఆఫీసర్) ఏప్రిల్ 10వ తేదీన ఎన్ టి ఏ డైరెక్టర్ జనరల్‌కు డి.ఓ. లేఖ పంపించి, 43 మంది నిర్దోషి నీట్ యు జి విద్యార్థుల భవిష్యత్తును రక్షించేందుకు ప్రత్యేక అనుమతి/లేట్ రిజిస్ట్రేషన్ విండో ఇవ్వాలని అధికారికంగా అభ్యర్థించారన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా వ్యాప్తంగా అనధికార కళాశాలలపై తనిఖీలు మరింత కఠినతరం చేసి, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు.

# జనాభా గణన పక్కాగా నిర్వహించాలి

## -శిక్షణ పొందిన సిబ్బంది ప్రయోగాత్మకంగా తర్ఫీదు పొందాలి - తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్



**పొన్నూరు, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** జనాభా గణన పక్కాగా నిర్వహించేందుకు జన గణన సిబ్బంది పక్కాగా తర్ఫీదు పొందాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ సూచించారు. స్థానిక వివిన్నార్ కళాశాలలో మొదటి విడత శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా తహశీల్దార్ పలు సూచనలు చేశారు. శిక్షణ పొందిన సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా తర్ఫీదు పొందాలన్నారు. అందుకు కొన్ని గృహాలకు వెళ్ళి వారి వివరాలను నమోదు చేయాలన్నారు. సహాయ గణాంకాధికారి నల్లాని ప్రసాద్ మాట్లాడుతూ పొన్నూరు రూరల్ మండలానికి 100మంది ఎన్యుమరేటర్లను, 18మంది సూపర్‌వైజర్లను నియమించి విడతల వారీగా శిక్షణ ఇస్తున్నామన్నారు. మూడు రోజుల శిక్షణలో మాస్టర్ ట్రైనర్లు జి.భువనచంద్ర,పి.వి.శ్రీనివాసరావులు ఎన్యుమరేటర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చారన్నారు. శిక్షణ పొందిన ఎన్యుమరేటర్లు మధ్యాహ్నం నుంచి క్షేత్రస్థాయిలో పలు గృహాల కు వెళ్ళి శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రయోగాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సహాయ గణాంకాధికారి నల్లాని ప్రసాద్ సిబ్బంది ఏ విధంగా జన గణన చేస్తున్నారన్న విషయాలను స్వయంగా పరిశీలించారు. ఇంటి యజమాని పేరు, ఇంటిలో ఎంత మంది సభ్యులుం టున్నారు. ఇంటి స్వభావం, విద్యుత్, తాగునీటి సౌకర్యం, తదితర వివరాలను నమోదు చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి డిజటల్ పద్దతిలో జనాభా గణను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వో శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# జాతీయ స్థాయి ఈబైక్ డిజైన్ పోటీల్లో ఆర్.వి.ఆర్ జెసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈమొబిలిటీ రంగంలో, ఆవిష్కరణలకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో తమ కళాశాల విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రికల్ బైక్ కు జాతీయస్థాయిలో పలు ప్రతిష్ఠాత్మక అవార్డులతో పాటు, నగదు పురస్కారం




కూడా సాధించుకోవడం కళాశాలకు గర్వకారణమని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేసారు. ఉత్తరప్రదేశ్‌లోని గాల్గోటియాస్ యూనివర్సిటీలో ఐ.ఎస్.ఐ.ఈ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన"ఎస్.ఐ.ఈ.పి (ఈ.నిశి) ఈ బైక్ చాలెంజ్-2026" జాతీయ స్థాయి పోటీల్లో ఆర్.వి.ఆర్ జె.సి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి, ఫస్ట్ రన్నరప్ స్థానం దక్కించుకోవడంతో పాటు బెస్ట్ ఆఫ్ రోడ్ అవార్డు, బెస్ట్ ఫ్యూచర్ అవార్డు, రన్నరప్ ఇన్ సెల్ఫ్ బ్యాలన్స్, రన్నరప్ ఇన్ కాస్ట్ రిపోర్ట్ ప్రెసెంటేషన్ వంటి 4 ప్రత్యేక బహుమతులు సాధించడంతో పాటూ మొత్తం 40 వేల రూపాయల నగదు పురస్కారం కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా విజేతలను శనివారం నాడు కళాశాల సిబ్బంది అభినందించారు. తమ కళాశాల విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటూ, నిపుణుల మార్గదర్శకత్వంలో పరిశోధనలపై ప్రేత్యేక శిక్షణల వల్లే ఇలాంటి జాతీయ స్థాయి విజయాలు సాధ్యమవుతున్నాయని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్‌లో ఈ ఈ ఈ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల నుంచి మొత్తం 26 మంది విద్యార్థులతో కూడిన బృందం పాల్గొన్నారని, వారు రూపొందించిన ఈబైక్‌లో 60జు, 40త్తి (2.4 జ్యూ) సామర్థం గల బ్యాటరీ, 2రీజు తీలిదీది మోటార్ అమర్చారని, ఒకసారి పూర్తి చార్జ్ చేస్తే 92 కిలోమీటర్ల గరిష్ట వేగంతో 90 నుండి 100 కిలోమీటర్ల దూరం ప్రయాణించగల సామర్థం కలిగి ఉందని తెలుపుతూ, వాహనం ఆగిపోయినప్పుడు, అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు లేదా లీదితీ ట్రిప్ అయినప్పుడు, ఆ సమాచారం వెంటనే డిస్ప్లే అయి మొబైల్ ఫోన్ అలర్ట్ ద్వారా వినియోగదారునికి చేరే విధంగా అమర్చిన ఆధునిక సాంకేతికత ఈ బైక్ ప్రేత్యకతని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా. కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు విజేతలైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డా.కె.చంద్ర శేఖర్, డా.డి.వి.వి.కృష్ణ ప్రసాద్, పి.వెంకట మహేష్, ఆర్.మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు దోహదం

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు



**పొన్నూరు, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** క్రీడలు పోటీ తత్వాన్ని పెంపొందించుకునేందుకు దోహదం చేస్తాయని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. స్థానిక డీవీసి ఇండోర్ స్టేడియంలో రోటరీక్లబ్ పొన్నూరు వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. పోటీలను ప్రారంభించిన కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ ఈ పోటీలు నిర్వహించేందుకు రోటరీ స ంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు కూడా ఓటమి చెందామని కుమిలి పోకుండా గెలుపు కోసం మళ్ళీ ప్రయత్నించాలన్నారు. ఆటలో గెలుపు ఓటములు సహజమన్నారు. విజయం అనేది ఎల్లప్పుడే ఒకరి సొంతం కాదన్న విషయాన్ని ప్రతి క్రీడాకారుడు గుర్తించాలన్నారు. రోటరీక్లబ్ కార్యదర్శి యాసం వీరయ్య మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఈ పోటీలకు 35టీములు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు చెప్పారు. ప్రథమస్థానం పొందినవారికి రూ.10,116లు, ద్వితీయస్థానం పొందిన వారికి రూ.5,116లు, తృతీయస్థానం పొందినవారికి రూ.2,500లు, చతుర్థస్థానం పొందిన వారికి రూ.2వేలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుగు గుప్తా, అసిస్టెంట్ గవర్నర్ ఇ.వి.పూర్ణచంద్, రోటరీ సభ్యులు పాములపాటి రవీంద్రనాథ్, బీవి చౌదరి, నన్నపనేని బాలకృష్ణ, శివరామకృష్ణ, మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి రాకేష్‌దేవ్ తదితరులున్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**తెనాలి మున్సిపాలిటీ, ఏప్రిల్11,(ప్రభాతవార్త):** పురపాలక సంఘ కార్యాలయం నందు,శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ మేనేజర్ విల్సన్ జయకర్



మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, అణగారిన వర్గాల సామాజిక సమానత్వం కోసం,మహిళల విద్యాహక్కుల కోసం, ఆయన చేసిన కృషిని కొనియాడారు. కులవివక్ష లేని సమాజం కోసం ఆయన పరితపించారని,నేటి యువత ఆయన మార్గాన్ని అనుసరించాలన్నారు.బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారపోసారని, ఆయన ఆశయాలను నేటితరం ముందుకు తీసుకుపోవాలని,మున్సిపల్ మేనేజర్ విల్సన్ జయకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టెన్త్ స్పాట్ కేంద్రంలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

**గుంటూరు విద్య ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** నేటితరం విద్యావేత్తలు అందరూ మహాత్మా జ్యోతిరావు పూలే వంటి మహనీయుని ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష అన్నారు గుంటూరులోని మహవీర్ జూనియర్ కాలేజీలో జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలేజయంతిని పురస్కరించుకొని సలీం భాష మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధి కొరకు నిరంతరం తపించిన వ్యక్తి శ్రీ పూలే అని, బాల్యము నుండే తన వయసు పిల్లల స్థాయికి మించిన పుస్తకాలు చదివే వారని,మనం ఎంత ప్రశ్నిస్తే అంత జ్ఞానాన్ని పొందుతారని అనే వారని, విద్యను, జ్ఞాన సముపార్జనను జీవిత లక్ష్యాలుగా వారు ఎన్నుకున్నారని, విద్య అవకాశాలు లేని చోట పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేశారని ముఖ్యంగా పాఠశాలలు తెరవాలంటే బాలికల కోసం తెరవాలని అనేవారని, బాలిక విద్య కోసం వారి సతీమణి సావిత్రిబాయి పూలే ను దేశపు తొలి తరం మహిళా ఉపాధ్యాయునిగా తయారు చేసి దాని ద్వారా మహిళా విద్యాభివృద్ధికి కృషి చేశారని వారన్నారు ఈ కార్యక్రమంలో గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి యేసురత్నం, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ కె వెంకట్ రెడ్డి,మండల విద్యాశాఖ అధికారులు కె విజయభాస్కర్, ఎండీ ఖాసీం, మహిళా ఉపాధ్యాయులు శాంతి ప్రియ, అనుపమ దేవి, శారద మరియు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సమ సమాజ స్థాపన ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే

**గుంటూరు విద్య ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** అణగారిన బ్రతుకులలో ఆశా కిరణముగా వెలిగి, సమ సమాజ స్థాపన యోధులుగా నిలిచి ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా వెలసిన జ్యోతిబా పూలే ఎందరికో మార్గదర్శకులని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ అన్నారు. జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఆయన జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక



సంస్కర్త, ఉద్యమకారుడు అయిన జ్యోతిరావు పూలే మహారాష్ట్ర లోని సతారా" జిల్లాలో కద్దున్" అనే గ్రామంలో 1827 ఏప్రిల్ 11 జన్మించాడు. తల్లి చిమానా పూలే, తండ్రి గోవిందరావు పూలే. జ్యోతిరావుకు తొమ్మిది సంవత్సరాల వయసున్న సావిత్రిబాయితో వివాహం జరిగిందని పేర్కొన్నారు. సమాజంలో సగ భాగంగా ఉన్న స్త్రీలు చదువుకోకపోతేసమాజం అభివృద్ధి చెందదని పూలే భావించాడు. 1848 ఆగస్టులో తొలిసారిగా బాలికల కోసం స్వయంగా ఒక ప్రత్యేక పాఠశాలను స్థాపించాడు. ఈ పాఠశాలలో అన్ని కులాల వాళ్లకు ప్రవేశం కల్పించడం వల్ల, అంటరాని వాళ్లకు కూడా బోధించవలసి రావడం వల్ల ఉపాధ్యాయులు ఎవరూ ముందుకు రాలేదు. చివరకు తన భార్య సావిత్రి బాయిని పాఠాలు చెప్పడానికి పంపించాడు. తొలిసారి పాఠాలు చెప్పడానికి వెళుతున్న ఆమెను నాటి చాందసవాదులు అనేక రకాలుగా అవమానించారు. వాటిని సహనంతో భరించి బాలికలకు విద్య నేర్పిందామె. 1855లో శ్రామికుల కోసం ఖిరాత్రి బడిఖిని స్థాపించాడు. వితంతు వివాహాల గురించి పూలే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడు. వారి కోసం "సత్య శోధక సమాజం"ను స్థాపించి, 1873 డిసెంబర్ 25వ తేదీన తొలి వితంతు వివాహం జరిపించాడు. వితంతువులైన గర్భిణీ స్త్రీలకు ఆశ్రయం కల్పించాడు. నాటి సమాజంలో వెళ్ళూనుతున్న రుగ్మతలపై తన కలాన్ని ఝుళిపించి అనేక రచనలు చేశాడు పూలే. 1853లో వితంతు మహిళల అనాథ శిశువుల కోసం "సేవా సదనం" అనే సంస్థను ప్రారంభించాడు. ఒక భారతీయుడు ఇలాంటి సంస్థను ప్రారంభించడం ఇదే తొలిసారి. 1888లో మద్యం దుకాణాలను మూసివేయాల్సిం దిగా అప్పటి మున్సిపాలిటీ అధ్యక్షునికి ఉత్తరం రాశాడు. కులాధిపత్యం, మతాధిపత్యం, చాందస సంస్కృతిని నిరాకరించడం అనేవి పూలే పెట్టుకున్న ముఖ్య కర్తవ్యాలు. దుర్మార్గమైన కుల వ్యవస్థ సమూలంగా నిర్మూలన కావాలని ఆయన ఎంతగానో కోరుకున్నాడు. కుల వ్యవస్థ వ్యతిరేక కార్యక్రమాలే కాకుండా బ్రిటిష్ వలసవాదులకు వ్యతిరేకంగా పోరాటం చేశాడు పూలే. కార్మికుల, రైతుల పక్షాన పోరాడే యోజన, కార్యాచరణ పూలేకు ఉన్నాయి. దీర్ఘకాలిక జబ్బుతో బాధపడుతూ కూడా నిరంతరం సమసమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మ జ్యోతిరావు పూలే 1890 నవంబర్ 28న తనువు చాలించాడు. చిన్న వయసులోనే విద్యా గంధాన్ని వెదజల్లడానికి అంకితమైన జ్యోతిబాసావిత్రి బాయి పూలే దంపతులను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలనీ ఏసుబాబు మాదిగ పిలుపునిచ్చారు.

# కొత్త టీము నూతనోత్సాహంతో ముందుకు సాగాలి

## -వైకాపా రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**పొన్నూరు, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** కొత్త టీములు నూతనోత్సాహంతో ముందుకు సాగుతూ పార్టీని బలోపేతం చేయాలని వైకాపా రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పొన్నూరు నాయకులకు సూచించారు. నూతనంగా నియామకమైన వివిధ కమిటీల సభ్యులు



మర్యాదపూర్వకంగా సజ్జల రామకృష్ణారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. పార్టీ పూర్వవైభవం తీసుకురావాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత కొత్త కమిటీలపై ఉందన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంత్రాల్లో తాజా మాజీలైన సర్పంచులను కూడా కలుపుకుని వెళ్ళి పార్టీ పటిష్టతపై దృష్టి పెట్టాలన్నారు. సమస్యలపై పోరాడేందుకు సిద్దంగా ఉండాలని సూచించారు. సజ్జలను మర్యాద పూర్వకంగా కలిసినవారిలో పట్టణ పార్టీ అధ్యక్షుడబు షేక్ నాజర్, చింతలపూడి మురళీకృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దక్కుమళ్ళ రవి, షేక్ మౌలాలి తదితరులున్నారు.

# వైభవంగా శ్రీ మదన గోపాలస్వామి విగ్రహ పునః ప్రతిష్ట

**కొల్లిపర, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మండలంలోని చివలూరు గ్రామంలో కొలువుతీరిన శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ మదన గోపాలస్వామి దేవాలయంలో శనివారం విగ్రహ,ధ్వజస్థంభ,గరుడ,శ్రీ ఆంజనేయ స్వామి





పున: ప్రతిష్ఠా మహోత్సవం శాస్త్రోక్త పద్ధతిలో వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అర్చకస్వాములు వేద మంత్రోచ్ఛారణతో హోమాలు చేశారు. విశ్వక్సేన పూజ,పుణ్యాహం,పూర్ణాహుతి,ప్రాణ ప్రతిష్ట,గోదర్శనం తదితర పూజలను పండితులు నిర్వహించారు. విగ్రహాలు,ధ్వజస్థంభ ప్రతిష్టను బొంతు వేణుగోపాలరెడ్డి,బొంతు చంద్రశేఖరరెడ్డి, బొమ్ము పవన్‌కుమార్ రెడ్డి,బొమ్ము అప్పిరెడ్డి,జొన్నల శ్రీనివాసరెడ్డి, గాదె బసివిరెడ్డి,జొన్నల అనిల్‌రెడ్డి దంపతులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తెనాలి మాజీ శాసనసభ్యుడు అన్నాబత్తుని శివకుమార్ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావటం విశేషం. దీంతో చివలూరు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయం కార్య నిర్వహణాధికారి అవుతు శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేశారు. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని కొల్లిపర ఎస్ఐ ఎన్‌సి ప్రసాద్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# మహాత్మ జ్యోతిరావు పూలేకి భారతరత్న ఇవ్వాలి

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్11, ప్రభాతవార్త:** భారతదేశంలో వర్ణవ్యవస్థ నిర్మూలన, బాలికా విద్య, స్త్రీజనోద్దరణకు ఆవిరళ కృషిచేసిన మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్న బిరుదును ప్రకటించాలని బిసి నాయకులు కేశన శంకర్రావులు కోరారు. శనివారం పూలే 200వ జయంతి సందర్భంగా వర్సిటీలో ఆయన విగ్రహానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. దేశానికి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌యు రెక్టార్‌ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ మాట్లాడుతూ పూలే విద్యకు చేసిన కృషిని నేటి పరిశోధకులు అధ్యయనం చేయాలని, తద్వారా సమాజంలో ఉన్న సమస్యలకు పరిష్కార మార్గాలను చూపాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, పూలే



అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య త్రిమూర్తిరావు, ప్రోగ్రామర్ డా. కోటీయాదవ్, ఎస్సీ యూనియన్ అధ్యక్షులు కె.కోటేశ్వరరావు, బిసి నాయకులు ఉమామహేశ్వరరావు, ఎస్‌కెడి ప్రొఫెసర్ ఆచార్య రమణ, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# తరతరాలకు మార్గదర్శిగా నిలిచిన క్రాంతి పథగామి మహాత్మాజ్యోతిరావు పూలే

## అవగాహన సంస్థ సభ్యుల నివాళి

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** తరతరాలకు మార్గదర్శిగా నిలిచిన క్రాంతి పథగామి మహాత్మాజ్యోతిరావు పూలే భారతదేశపు అగ్రశ్రేణి సంఘ సంస్కర్తల్లో ఒకరని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సభ్యులు నివాళులర్పించారు .అవగాహన సంస్థ కార్యాలయంలో సామాజిక విప్లవజ్యోతి జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విశ్లేషకులు,సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ నైతిక స్థైర్యం,నిరంతర సత్యాన్వేషణ, సామాజిక శ్రేయస్సు పట్ల అచంచల విశ్వాసం అంకితభావం కలబోసిన ఉదాత్త జీవితం జ్యోతిరావు పూలే అన్నారు. రాజ్యాంగ చర్చావేదిక కన్వీనర్ అవధానుల హరి మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా,దళితుల హక్కులకోసం, స్త్రీవిద్య ను ప్రోత్సహిస్తూ జీవితాంతం జ్యోతిరావు పూలే దంపతులు పోరాడారన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ నాయకులు ఆర్.వెంకటరత్నం, ఎల్.మురళీకృష్ణ,తదితరులు నివాళులర్పించారు.

# నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహణ

**తాడేపల్లి,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** ఆత్మకూరు గ్రామంలో ఉన్న నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ప్రముఖ హెల్త్‌కేర్ సర్వీస్ మరియు కన్సల్టింగ్ కంపెనీ అయిన ఇంఫ్లోక్యూరిస్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కేసరపల్లి గన్నవరం ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ రెవ.సిస్టర్ జి.నిర్మల జ్యోతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాత పరీక్ష,ఇంటర్వ్యూలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి మంచి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాముల రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంఫ్లోక్యూరిస్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డిప్యూటీ మేనేజర్ రోకడి,దీపక్ లక్ష్మణ్,హెచ్ఆర్ నాగసాయికృష్ణ లు విద్యార్థులతో మాట్లాడి, సంస్థ అందించే ఉద్యోగ అవకాశాలు,బాధ్యతలు,వేతన విధానం,విద్యార్హతలు,సెలవుల విధానం గురించి వివరించారు. రాబోయే 7రోజుల్లో మెయిల్ ద్వారా అపాయింట్‌మెంట్ లెటర్లు పంపించనున్నట్లు సంస్థ ప్రతినిధి వెల్లడించారు. కార్యక్రమానికి స్వాగత ప్రసంగాన్ని ఎం.ప్రశాంతి అందించారు.

